

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త


తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 సంచిక : 250 బుధవారం 27 మే 2026 పేజీలు 8 వెల : 05

# జూన్ 1 నుంచి 'ధరల బాదుడు'

- రాబోయే భారీ ఆర్థిక తుపానుకు సంకేతమా?
- అమెరికా--ఇరాన్ యుద్ధం, హార్మూజ్ జలసంధి సంక్షోభం కారణంగా. భారతదేశంలో ఇంధన ధరలను పెంచారు
- ఇటు.. సోమవారం మే 25న పెట్రోల్ పై లీటర్‌కు రూ. 2.61 డీజిల్‌పై 2.71 చొప్పున పెరిగింది
- ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగానిది ముఖ్యపాత్ర




## దేశంలోకి చొరబాట్లు..
# అక్రమ వలసదారులపై ఉన్నతస్థాయి కమిటీ

- అసహజ జనాభా మార్పులను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది.
- గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశాం
- జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారింది



**హైదరాబాద్**

అక్రమ వలసలు, ఇతర కారణాల వల్ల దేశంలో చోటుచేసుకుం టున్న అసహజ జనాభా మార్పులను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. దీనిపై దర్యాప్తు జరిపేందుకు ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశామన్నారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమ త్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారిందని పేర్కొన్నారు. కమిటీకి రిటైర్డ్ జడ్జి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని.. మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు.



# అధిక ఉష్ణోగ్రతలు.. అందుకే విద్యుత్‌లో అంతరాయం

- అనుమతులు లేని హోర్డింగ్ లతో విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం
- సమస్యల సత్వర పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1912
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

## సైబర్ నేరాలను అరికట్టడానికి
# పటిష్టమైన వ్యవస్థ

- బాగా పనిచేస్తే ప్రశంసలు
- నిర్లక్ష్యం వహిస్తే ఓరియంటేషన్ క్లాసులు
- సీఎం చంద్రబాబు
- నిబంధనల పేరుతో ఫైళ్లను తొక్కిపెడతామంటే కుదరదు
- ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారుల తీరుపై సీఎం సీరియస్
- నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి ఓరియంటేషన్ క్లాసులు



**అమరావతి**

సాంకేతిక పరిజ్ఞానం అందరికీ పూర్తిగా అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో నిబంధనల పేరుతో ఫైళ్లను నిలిపివేయడం ఆమోద యోగ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పరిపాలన వేగాన్ని పెంచే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన రియల్-టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్‌టీజీఎస్) ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అధికారుల వైఖరి పట్ల ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పనుల్లో అధికారులు చురుకుగా పని చేయాలని నిర్ణయించిన సమయంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సేవలు ప్రజలకు -

మిగతా3లో

## రెండు కీలక ప్రాజెక్టులకు
# కేంద్రం ఆమోదం



- సింధు జలాలు పూర్తిగా వినియోగంలోకి!
- హిమాచల్ ప్రదేశ్‌లోని చినాబ్
- బియాస్ లింక్ టన్నెల్ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం

## భారత్, అమెరికా మధ్య ల్యాండ్‌మార్క్ డీల్

- కీలక ఖనిజాలు, అరుదైన లోహాల సరఫరాపై ఒప్పందం ఖరారు
- వ్యూహాత్మక ఖనిజాలు, రేర్ ఎర్త్ సప్లై చైన్ల రక్షణ కోసం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకున్న భారత్, అమెరికా



## కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ

- ఢిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం
- కీలక నిర్ణయం తీసుకున్న క్వాడ్ సభ్యదేశాలు
- రేర్ మినరల్స్ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం కోసం 20 బిలియన్ డాలర్లు సమీకరించేందుకు నిర్ణయం



## నిర్దష్టమైన ఓటరు జాబితాలు
# తయారు చేద్దాం



- రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి
- రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ శ్రీ వివేక్ యాదవ్
- ఎస్ఐఆర్-2026 పారదర్శకంగా నిర్వహిస్తాం
- ఎస్ఐఆర్-2026 - 4.16 కోట్ల ఓటర్లకు ఇంటింటికీ ఫారాలు
- జూలై 21న ముసాయిదా, సెప్టెంబర్ 22న తుది జాబితా
- ఎస్ఐఆర్‌పై అఖిలపక్ష భేటీ బీఎల్‌ఏలను నియమించాలని పార్టీలకు సీఈవో స్పష్టీకరణ

**అమరావతి**

ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమైన ఓటర్ల జాబితాను స్వచ్ఛంగా, నిర్దిష్టంగా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశమై భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ -- 2026 కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలు పర్చే అంశంపై సమగ్రంగా చర్చిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా వేగవంతమైన పట్టణీకరణ, ఉపాధి, విద్యా అవసరాల కోసం జరిగిన వలసలు, జనాభా మార్పులు వంటి పరిణామాల కారణంగా ఓటరు జాబితాలలో మరణించిన వ్యక్తుల పేర్లు

- మిగతా3లో



## సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు

- సీఎన్‌జీ ధరల పెంపుపై కాంగ్రెస్ ఫైర్
- మరోసారి సీఎన్‌జీ ధరల పెరుగుదలపై కాంగ్రెస్ ఫైర్
- ప్రధాని మోదీని ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ అంటూ ఘాటు వ్యాఖ్యలు

## ఏఐ ఆధారిత వైద్య సేవల్లో
# ముందడుగు

పొరుగు రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచిన ఏపీ
నేషనల్ హెల్త్ అథారిటీ జాయింట్ సెక్రటరీ కిరణ్ గోపాల్
మంగళగిరిలో ఏఐ ఆధారిత వైద్య సేవల సదస్సులో వెల్లడి



**మంగళగిరి**

ఆరోగ్య రంగంలో కతిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెను వినియోగించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని నేషనల్ హెల్త్ అథారిటీ జాయింట్ సెక్రటరీ కిరణ్ గోపాల్ వాస్క వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య సేవల్లో దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత ఇన్నోవేషన్లను వైద్య సేవల్లో ఉపయోగించి, జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఈ రాష్ట్రంలో వచ్చిన అనుభవంతో భారత్ లో ఎప్పుడైనా, ఎక్కడైనా ఏఐ ఆధారిత సేవలను ఆరోగ్య రంగంలో వినియోగించేందుకు ఏపీ ప్రభుత్వం చేసిన

- మిగతా3లో

# నిర్ధష్టమైన ఓటరు జాబితాలు తయారు చేద్దాం

-మొదటిపేజీ తరువాయి

కొనసాగడం, ఒకే వ్యక్తికి బహుళ నమోదులు ఉండడం, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి పేర్లు తొలగించబడకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన భారత పౌరుడు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు కావడం, అలాగే చనిపోయినవారు, రెండు మూడు చోట్ల నమోదులు కలిగినవారు, ఇతర ప్రాంతాలకు మారినవారు లేదా అనర్హులైన వ్యక్తులు జాబితాలో లేకుండా చూడడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర సవరణ -- 2026 కార్యక్రమం 01 జూలై 2026ను అర్హత తేదీగా నిర్ణయిస్తూ అమలు చేయబడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 05 జూన్ 2026 నుండి 14 జూన్ 2026 వరకు సన్నాహక కార్యక్రమాలు, శిక్షణ మరియు గణన ఫారాల ముద్రణ చేపట్టడం జరుగుతుంద న్నారు. అనంతరం 15 జూన్ 2026 నుండి 14 జూలై 2026 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి గణన ఫారాల పంపిణీ, సేకరణ నిర్వహిస్తారన్నారు. పోలింగ్ స్టేషన్ల సహేతుకీకరణ కార్యక్రమం 14 జూలై 2026 వరకు కొనసాగుతుందన్నారు.
ముసాయిదా ఓటరు జాబితా 21 జూలై 2026న ప్రచురించబడుతుందని, క్లైములు, అభ్యంతరాల స్వీకరణకు 21 జూలై 2026 నుండి 20 ఆగస్టు 2026 వరకు అవకాశం కల్పించ బడుతుందన్నారు. అనంతరం నోటీసులు, విచారణలు, దావాలు -- అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ 21 జూలై 2026 నుండి 18 సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుందన్నారు. అన్ని ప్రక్రియలు పూర్తైన తర్వాత తుది ఓటరు జాబితా 22 సెప్టెంబరు 2026 న ప్రచురించబడుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి పాక్షికంగా నింపబడిన గణన ఫారాలను అందజేస్తారని, ఓటర్లు వాటిని ధవీకరించి తిరిగి సమర్పించాలని సూచించారు. గణన



ఫారం సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చబడవని ఆయన స్పష్టం చేశారు. ఇల్లు తాళం వేసి ఉన్న సందర్భాల్లో ఆబైలు కనీసం మూడు సార్లు సందర్శిస్తారని తెలిపారు. ప్రతి పౌరుడు ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి, తమ గణన ఫారాలను సక్రమంగా సమర్పించాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టిడిపి ప్రతినిధులు పి. అశోక్ బాబు, కోనేరు సురేష్, కే. రాజ శేఖర్, జనసేన పార్టీ తరఫున ఇ. సాంబశివ ప్రతాప్, వైసిపి ప్రతినిధులు శ్రీ పేర్ని వెంకట్రామయ్య (నాని), ఎల్. అప్పిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఏ ఎన్ ఎన్ మూర్తి, ఎన్ చంద్ర శేఖర్ రెడ్డి, బీజేపీ ప్రతినిధులు నాగోతు రమేష్ నాయుడు, వి. శ్రీనివాస రాజు, వెన్న హేమంత్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా. టి. సేవా కుమార్, ఏ. బాలాజీ రెడ్డి, సి.పి.ఐ(ఎం) నాయకులు, వై. వెంకటేశ్వరరావు, జే. జయరాం పాల్గొన్నారు. వీరితో పాటు అదనపు ప్రధాన ఎన్నికల అధికారి ఎ. వెంకటేశ్వరరావు, సహాయ ప్రధాన ఎన్నికల అధికారి జి. శ్రీనివాసరావు తదితర అధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు.

## రాజ్ కసిరెడ్డితో టీడీపీ ఎంపీ బిజినెస్

# లింక్‌లు లాగుతున్న అధికారులు

**విజయవాడ :** రాజ్ కసిరెడ్డి.. ఈ పేరు ఇటీవల కాలంలో ఏపీ రాజకీయాల్లో మార్మోగిన విషయం తెలిసిందే. వైసీపీ హయాంలో లిక్కర్ కుంభకోణానికి పాల్పడిన తొలి నిందితుడిగా(ఏ1) రాజ్ కసిరెడ్డిని విచారణాధికారులు పేర్కొన్నారు. నిన్న మొన్నటి వరకు కూడా కసిరెడ్డి విజయవాడ జైల్లోనే ఉన్నారు. ఇటీవల షరతులతో కూడిన బెయిల్ రావడంతో బయటకు వచ్చారు. అయితే.. ఈయనతో టీడీపీ ఎంపీకి సంబంధాలతో పాటు.. వ్యాపార బంధాలుగా ఉండడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. రాజ్ కసిరెడ్డితో కలిసి విజయవాడ ఎంపీ, టీడీపీ నాయకుడు కేశినేని శివనాథ్ వ్యాపారాలు చేసినట్టు స్వయంగా ఎంపీనే చెప్పారు. రాజ్‌కసిరెడ్డికి చెందిన ఇశ్వానీ కంపెనీతో కేశినేని డెవలపర్స్ కలిసి పని చేసినట్టు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థగా ఏర్పడి వ్యాపార భాగస్వామిగా ఉన్నట్టు వివరించారు. తాజాగా ఎంపీ కేశినేని సతీమణికి ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. దీనిపై పెద్ద ఎత్తున మీడియాలో చర్చ రావడంతో ఎంపీ స్పందించారు. కసిరెడ్డితో కలిసి వ్యాపారాలు చేసిన మాట వాస్తవమేనన్నారు. అయితే.. 2022లో లిక్కర్ కుంభకోణం వెలుగు చూశాక.. ఆయనతో దూరం పాటిస్తున్నామన్నారు. ప్రస్తుతం .. తమకు, రాజ్ కసిరెడ్డికి మధ్య ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అయితే.. తాజాగా వచ్చిన నోటీసులు లిక్కర్‌కు సంబంధించినవిగా జరుగుతున్న ప్రచారాన్ని ఎంపీ తోసిపుచ్చారు. ఈ నోటీసులకు-వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ అక్రమాలకు సంబంధం లేదన్నారు. గతంలో తాము రాజ్ కసిరెడ్డితో కలిసి వ్యాపారాలు చేసినప్పుడు.. 35 లక్షల రూపాయలకు ఒక ఆర్కిటెక్ట్‌కు బదిలీ చేశామన్నారు. దానికి సంబంధించిన లావాదేవీలపైనే ఈడీ అధికారులు తాజాగా నోటీసులు ఇచ్చి నట్టు పేర్కొన్నారు. తన భార్య సదరు కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నట్టు వివరించారు. తాము అక్రమాలు, అన్యాయాలకు దూరంగా ఉంటామని.. ప్రజల సొమ్ముతినే రకం కాదని ఆయన వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నితో బంధమేనాపీలో ఇప్పుడు ఓ వార్త పెను సంచలనమే రేపుతోంది. వైసీపీ హయాంలో జరిగిందని భావిస్తున్న లిక్కర్ కుంభకోణంలో ఆ పార్టీ నేతలతో పాటుగా టీడీపీ నేతల హస్తమూ ఉందా? అన్న కోణంలో ఇప్పుడు ఆసక్తికర చర్చలు జరుగుతున్నాయి.విజయవాడ ఎంపీగా కొనసాగుతున్న టీడీపీ నేత కేశినేని శివనాథ్ (కేశినేని చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మికి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుంచి నోటీసులు అందాయన్న వార్త ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. అయితే తన సతీమణికి ఈడీ నోటీసులు జారీ అయినట్టుగా వస్తున్న వార్తల్లో నిజం లేదని స్వయంగా టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు.టీడీపీ ఎంపీ సతీమణికి ఈడీ నోటీసులు రాలేదని స్వయంగా ఆ ఎంపీనే చెబుతోంటే? ఈ వ్యవహారంలో అసలు ఏం జరిగిందన్న విషయం తేలాలి కదా. ఆ వివరాల్లోకి వెళితే? కేశినేని చిన్ని సతీమణి జానకి లక్ష్మికి ఈడీ నోటీసులు జారీ అయినట్లుగా పలు వార్తా సంస్థలు సోమవారం ఓ వార్తను ప్రసారం




చేశాయి.ఈ నోటీసులు కూడా లిక్కర్ స్కాంకు సంబంధించిన విచారణలోనే భాగంగా వచ్చాయని కూడా సదరు కథనాలు తెలిపాయి. అంతేకాకాకుండా ఇప్పటికే ఓ దఫా జానకి లక్ష్మికి నోటీసులు వచ్చాయని, ఆమె విచారణకు రాకపోవడంతో మరోమారు ఈడీ నోటీసులు జారీ చేసిందని కూడా ఆ కథనాలు వెల్లడించాయి. ఈ నెల 27న తమ ముందుకు విచారణకు హాజరు కావాలని కూడా సదరు నోటీసుల్లో ఈడీ పేర్కొన్నట్లు సమాచారం.అయితే ఈ వార్తలు వెలువడ్డ వెంటనే కేశినేని చిన్న రంగంలోకి దిగిపోయారు. లిక్కర్ స్కాంలో తన సతీమణికి ఈడీ నోటీసులు అన్న మాట పూర్తిగా అవాస్తవమని ఆయన చెప్పారు. ఫ్రైడ్ ఇన్ ఫ్రా కంపెనీకి ఈడీ నోటీసులు జారీ చేసిందని చెప్పిన చిన్ని? కొందరు ఆ నోటీసులు తన భార్యకు వచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఓ గృహిణిని ఇలా పూర్తి వివరాలు తెలుసుకోకుండా బజారుకు లాగడం మంచి పద్ధతి కాదని కూడా ఆయన అన్నారు. ఏదేనీ విషయంలో పూర్తి వివరాలు తెలుసుకుని వార్తలు ప్రసారం చేయాలని, ఇక మహిళలకు సంబంధించిన విషయాల్లో ఈ తరహా జాగ్రత్తలు మరింతగా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.కేశినేని చిన్ని చెప్పిన వివరాల ప్రకారం అసలు విషయంలోకి వస్తే? లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి, ఆయన సంస్థలకు ఇతర సంస్థలతో ఉన్న సంబంధాలపై ఈడీ ఆరా తీసిందట. ఈ క్రమంలో రాజ్ కసిరెడ్డితో ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు సంబంధాలున్నట్లు తేలిందట.అంతేకాకుండా ఈ సంస్థకు రాజ్ కసిరెడ్డి నుంచి లావాదేవీలు కూడా జరిగాయట. ఈ లావాదేవీలు ఎలాంటివన్న అంశాన్ని తేల్చేందుకు రంగంలోకి దిగిన ఈడీ? ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు నోటీసులు జారీ చేసిందట, సదరు సంస్థ ప్రతినిధులు ఈడీ ముందుకు విచారణకు సిద్ధమవుతున్నట్లుగా సమాచారం.అయితే ఫ్రైడ్ ఇన్ ఫ్రా, రాజ్ కసిరెడ్డి సంస్థలతో పాటు కేశినేని చిన్నికి సంబంధించిన ఓ సంస్థ ఒకే అడ్రెస్ పెట్టి కంపెనీలను రిజిష్టర్ చేసినట్టుగా గ తంలో ఆరోపణలు వినిపించాయి. ఈ ఆరోపణలనూ చిన్ని ఖండించారు. ఇక ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు అసలు డైరెక్టర్లే లేరని కూడా చిన్ని వివరణ ఇచ్చారు. కేశినేని రియల్ ఎస్టేట్ కంపె నీలో మాత్రమే తన సతీమణి డైరెక్టర్ గా ఉన్నారని ఎందు, ఆమెకు ఫ్రైడ్ ఇన్ ఫ్రాతో ఎలాంటి సంబంధాలు లేవని కూడా ఆయన వివరణ ఇచ్చారు. మొత్తంగా కేశినేని సతీమణికి ఈడీ నోటీసులు వచ్చాయన్న వార్తలు కలకలమే రేపాయ్. ఇన్ ఫ్రాకు అసలు డైరెక్టర్లే లేరని కూడా చిన్ని వివరణ ఇచ్చారు. కేశినేని రియల్ ఎస్టేట్ కంపె నీలో మాత్రమే తన సతీమణి డైరెక్టర్ గా ఉన్నారని ఎందు, ఆమెకు ఫ్రైడ్ ఇన్ ఫ్రాతో ఎలాంటి సంబంధాలు లేవని కూడా ఆయన వివరణ ఇచ్చారు. మొత్తంగా కేశినేని సతీమణికి ఈడీ నోటీసులు వచ్చాయన్న వార్తలు కలకలమే రేపాయి.

## జగన్ సెల్ఫ్ గోల్ చేసుకున్నారా..

**విజయవాడ :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్లు , ఆయన అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాలపై ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఆయన ఎంచుకుంటున్న అంశాలు, అవి రివర్స్ అవుతున్న తీరుపై రాజకీయ విశ్లేషకులు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వైఎస్ జగన్ ప్రెస్ మీట్లలో తరచుగా ఎదురవుతున్న ప్రధాన సమస్య సందర్భోచితం కాని వ్యాఖ్యలు . ఏదైనా ఒక ప్రజా సమస్యపై మాట్లాడాలని భావించినప్పుడు, అనూహ్యంగా ఆయన గతం వైపు లేదా కుటుంబ చరిత్ర వైపు వెళ్తున్నారు. ఇటీవల ఆయన తన తాత రాజారెడ్డి, బాబాయ్ వివేకా హత్యల గురించి ప్రస్తావించడం రాజకీయంగా టీడీపీకి పెద్ద అస్త్రంగా మారింది. అసలు చర్చను పక్కదారి పట్టించి, కడప ఫ్యాక్షన్ చరిత్రను ప్రజల్లోకి మళ్ళీ తీసుకెళ్ళేలా ఆయన వ్యాఖ్యలు ఉంటున్నాయి. ఇది ఆయనకు తెలియకుండా జరుగుతున్న ఫ్లో కాదని, భావోద్వేగంతో సానుభూతి పొందే ప్రయత్నమని కొందరు భావిస్తున్నప్పటికీ, అది అంతిమంగా విపక్షాలకు అనుకూలంగా మారుతోంది.జగన్ ఎప్పుడైతే ఫ్యాక్షన్ లేదా హత్యల ప్రస్తావన తెస్తున్నారో, అప్పుడే టీడీపీ నాయకులు పక్కా ప్రణాళికతో పాత రికార్డులను, నాటి పత్రికల క్లిప్పింగులను సోషల్ మీడియాలో వదులుతున్నారు. జగన్ ఒక పాయింట్ మాట్లాడితే, టీడీపీ నేతలు పది పాత విషయాలను బయటకు తీస్తున్నారు. దీనివల్ల జగన్ చెప్పాలనుకున్న ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యం పక్కకు పోయి, పాత నేరాల చరిత్రపైనే చర్చ సాగుతోంది. ఇది వైఎస్సార్సీపీకి వ్యూహాత్మక తప్పిదమనే చెప్పాలి.ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై పోరాటం చేయాలంటే నిత్యావసర ధరలు, నిరుద్యోగం, లేదా అభివృద్ధి పనుల్లో జాప్యం వంటి అంశాలను ఎంచుకోవాలి. కానీ, వైసీపీ తరచుగా వ్యక్తిగత దూషణలు లేదా గతంలో జరిగిన సంఘటనల చుట్టూనే తిరుగుతోంది. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గట్టిగా వినిపించడంలో వైసీపీ విఫలమవుతోంది. దీనివల్ల ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో ఆ పార్టీ వెనుకబడుతోంది. జగన్ ప్రెస్ మీట్ తర్వాత నెరేటివ్ సెట్ చేయడంలో సోషల్ మీడియా వింగ్ విఫలమవుతోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆయన ప్రసంగంలోని పాజిటివ్ పాయింట్స్ కంటే, ఆయన మాట్లాడిన వివాదాస్పద వ్యాఖ్యలే హైలైట్ అవుతున్నాయి. అనుకూలంగా మార్చుకోవడంలో ఆ పార్టీ వెనుకబడుతోంది. జగన్ ప్రెస్ మీట్ తర్వాత నెరేటివ్ సెట్ చేయడంలో సోషల్ మీడియా వింగ్ విఫలమవుతోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆయన ప్రసంగంలోని పాజిటివ్ పాయింట్స్ కంటే, ఆయన మాట్లాడిన వివాదాస్పద వ్యాఖ్యలే హైలైట్

## సైబర్ నేరాలను అరికట్టడానికి పటిష్టమైన వ్యవస్థ

-మొదటిపేజీ తరువాయి

మరింత వేగంగా చేరేలా కాలం చెల్లిన ప్రభుత్వ నిబంధనలను సవరించడానికి తక్షణమే ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సీఎం ఆదేశించారు. బాగా పనిచేసే అధికారులను ప్రశంసిస్తామని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు ఓరియెంటేషన్ తరగతులకు హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి నియమించిన నోడల్ అధికారుల సేవలను పూర్తిగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఏడాదిలోగా రెవెన్యూ సంబంధిత సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిందని అయితే ఆ సమయం ఇప్పటికే గడిచిపోయిందని ఆయన అధికారులకు గుర్తు చేశారు. ముఖ్యంగా కుటుంబ కలహాల కారణంగా నిలిచిపోయిన భూ వివాదాలను మానవతా దృక్పథంతో కౌన్సెలింగ్ అందించడం ద్వారా పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కుల ధృవీకరణ పత్రాలు పొందడానికి విద్యార్థులు, సాధారణ ప్రజలు ఇకపై ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ ధృవీకరణ పత్రాలను వారు నేరుగా ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా నిబంధనలు రూపొందించాలని ఆయన ఆదేశించారు. సైబర్ నేరాలను అరికట్టడానికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆర్‌టీజీఎస్‌తో సమర్థవంతమైన సమన్వయం ఉండేలా ప్రతి ప్రభుత్వ శాఖలో ఒక ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపకల్పనపై చర్చించారు. సైబర్ నేరగాళ్లు ఇతరుల బ్యాంకు ఖాతాలను దుర్వినియోగం చేయకుండా నిరోధించే చర్యలు 'గోల్డెన్ అవర్' భావన ూూ సైబర్ విధానం, ఇతర సంబంధిత అంశాలపై చర్చలు జరిగాయి. వీటన్నిటినీ కచ్చితంగా అమలు చేసే విధంగా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పలువురు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతలు..

## అందుకే విద్యుత్‌లో అంతరాయం

**అమరావతి :** రాష్ట్రంలో 49 డిగ్రీల ఉష్ణోగ్రతలు వరకు నమోదవుతున్న నేపథ్యంలో, విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అత్యధిక విద్యుత్ వినియోగంతో ట్రాన్ ?స మిషన్ లైన్లు దెబ్బతినడం, ట్రాన్ ?స ఫార్మర్లు వేడెక్కడం వంటి సాంకేతిక కారణాలతోనే కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అమరావతిలోని క్యాంప్ కార్యాలయం నుంచి మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి సరిపడా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కోతలు ఎక్కడా లేవని, కేవలం పలు సాంకేతిక కారణాలతోనే విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయి స్పష్టం చేశారు. వినియోగదారులు విద్యుత్ సమస్యలపై సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేసి సమాచారం అందించవచ్చని వివరించారు. మూడు డిస్కంల పరిధిలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్లలో సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటారని మంత్రి తెలిపారు. సమస్యల త్వరిత పరిష్కారం కోసం కాల్ సెంటర్లలో ఇప్పటికే అదనపు సిబ్బందిని నియమించామన్నారు. ఈదురు గాలులు, వానల వలన స్తంభాలు పడిపోయి, చాలా ప్రాంతాల్లో కండక్టర్లు కట్ అవుతున్నాయన్నారు. దీనితో కూడా విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయన్నారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం విద్యుత్ శాఖ సిబ్బంది రాత్రనకా, పగలనకా కష్టపడుతున్నారని చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఒక్క సబ్ స్టేషన్ ను కూడా నిర్మించలేదని ఇంధన మంత్రి గొట్టిపాటి విమర్శించారు. దీనితో వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రూ.6 వేల కోట్లతో సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న సుమారు 30 సబ్ స్టేషన్లు అక్టోబర్ నాటికి పూర్తవుతాయన్నారు. అనుమతులు లేని హోర్డింగ్ లు, ఫ్లెక్సీల వలన విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. గాలి, వానల వలన హోర్డింగ్ లు, ఫ్లెక్సీలు ఊడి విద్యుత్ లైన్లపై పడుతున్నాయన్నారు. దీనితో లైన్లు తెగిపోయి, కండక్టర్లు ఊడిపోతున్నాయన్నారు. శ్రీకాకుళం, నంద్యాల, కర్నూలు, వంటి ప్రాంతాల్లోనూ ఇదే విధంగా విద్యుత్ స్తంభాలు కూలి, కండక్టర్లు కట్ అయిపోయాయన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యుత్ శాఖపై ఎటువంటి దష్టి పెట్టలేదని మంత్రి పేర్కొన్నారు.

## ఏఐ ఆధారిత వైద్య సేవల్లో ముందడుగు

-మొదటిపేజీ తరువాయి

కషి ఇన్నోవేటర్లకు మార్గదర్శకంగా ఉంటుందని స్పష్టంచేశారు. ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థ--భాగస్వాముల సదస్సు' ప్రారంభ కార్యక్రమం మంగళవారం మంగళగిరిలో రతన్ టాటా ఇన్నోవేష న్ హబ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కిరణ్



గోపాల్ ప్రసంగిస్తూ ఏఐ ఆధారిత ఎంక్వైమ్మెంట్స్?న కొనుగోలు చేయడానికి అవసరమైన పాలసీని ప్రస్తుతం రూపొందిస్తున్నా మన్నారు. ఈ తరుణంలో ఏపీలో వైద్య ఆరోగ్య రంగంలో ఏఐ ఆధారిత సేవల వినియోగం, వచ్చిన ఫలితాలను కొనుగోళ్ల పాలసీ రూపకల్పనలో వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం వైద్య సేవల వివరాలను డిజిటలీకరణ చేయడంలో (అభా ఐడీల సష్టి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందు ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 100 కోట్లకుపైగా అభా ఖాతాలను తెరవగా ఇందులో ఏ పీ అగ్రస్థానంలో ఉందని వెల్లడించారు. ఆరోగ్య రంగానికి మెడికల్ ఎల్ఎల్ఎం (లార్జ్ లాంగ్వేజి మోడల్)లు ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రోగాలు, చికిత్సల వివరాలు విశ్వసనీయ రీతిలో అందుబాటులోనికి వస్తేనే ఏఐ ఆధారిత సేవలవల వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని స్పష్టంచేశారు. ఉదాహరణకు రొమ్ము క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎటువంటి తప్పులు లేకుండా 'కత్రిమ మేధస్సు' విధానంలో అందుబాటులో నికి తెచ్చినప్పుడే ప్రయోజనాలు బాగా ఉంటాయని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్టార్టప్లను ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాకుండా.. సాంకేతిక మద్దతు అందిస్తుండడాన్ని అభినందించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఆరోగ్య రంగంలో అత్యంత అత్యాధునిక సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగి ఉంచే అంకుర సంస్థలు (స్టార్టప్)ను ఆహ్వానిస్తున్నామని, ఇందుకోసం పెట్టుబడిదారు లతో ఇన్వెస్టర్ల ఆర్మీ'ని తయారుచేస్తు న్నామని తెలిపారు. మెడిక్ ఛాలెంజ్ ద్వారా అంకుర సంస్థల కొత్త ఇన్నోవేషన్లను అవసరాలకు అనుగుణంగా విస్తరించేందుకు కషి చేస్తామన్నారు. ఐటీ రంగంలో సంస్థల స్థాపన కోసం ముందుకొచ్చే వారికి పూర్తిస్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 కళాశాలల్లో ఈ--సెల్స్ ఏర్పాటుచేసి, యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేసేందుకు ప్రభుత్వమే కాకుండా స్టారప్ కంపెనీలు, టెక్నాలజీ పార్టనర్స్, అకడమిక్ సంస్థలు, డెవలప్మెంటు ఏజెన్సీల నుంచి సహకారం అవసరమని పేర్కొన్నారు. అన్ని రంగాల వారి నుంచి సహకారం లభిస్తేనే ఆరోగ్య సూచికల స్థాయి మెరుగుపడుతుందని తెలిపారు. కళాశాలల్లో ఈ--సెల్స్ ఏర్పాటుచేసి, యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేసేందుకు ప్రభుత్వమే కాకుండా స్టారప్ కంపెనీలు, టెక్నాలజీ పార్టనర్స్, అకడమిక్ సంస్థలు, డెవలప్మెంటు ఏజెన్సీల నుంచి సహకారం అవసరమని పేర్కొన్నారు. అన్ని రంగాల వారి నుంచి సహకారం లభిస్తేనే ఆరోగ్య సూచికల స్థాయి మెరుగుపడుతుందని తెలిపారు.

# సంతకొవ్వూరులో విషాదం వృద్ధురాలు అచ్చెలమ్మ మృతి

**- కుటుంబ సభ్యులను పరామర్శించిన వైకాపా నేతలు**




తొండూరు కదిలించే వార్త మే 26

తొండూరు మండల పరిధిలోని సంతకొవ్వూరు గ్రామంలో నివసిస్తున్న వడ్డారపు అచ్చెలమ్మ అనే వృద్ధురాలు మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైకాపా మండల ఇంచార్జి వైఎస్ మదన్మోహన్ రెడ్డి,మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రారెడ్డి,మండల పరిశీల కుడు బండి రామముని రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అచ్చెలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలిపారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# ఘనంగా శ్రీ ఎరుకల నాంచారమ్మకు 13వ వార్షికోత్సవ వేడుకలు

**- ప్రత్యేక అలంకారంలో అమ్మవారు**





తొండూరు కదిలించే వార్త మే 26 :

తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీ ఎరుకల నాంచారమ్మ 13వ వార్షికోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధలతోవైభవంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన తదితర పూజా కైకర్యాల అనంతరం ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు,మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి మొ క్కులు చెల్లించి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉత్సవాల్లో భాగంగా మధ్యా హ్నం వచ్చిన భక్తులందరికీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు,యువకులు ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వైకాపా నేతను పరామర్శించిన వైఎస్ మధు



తొండూరు కదిలించే వార్త మే 26

తొండూరు మండల పరిధిలోని సంతకొవ్వూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వైకాపా మండల పరిశీలకుడు బండి రామముని రెడ్డిని మంగళవారం తొండూరు మండల వైకాపా ఇంచార్జి వైఎస్ మదన్మోహన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైకాపా మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రారెడ్డి,జింకా అశ్విని కుమార్,దాసరి గంగరాజు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో రామముని రెడ్డిని కుటుంబ సభ్యులు వై సి పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకోవాలి

**- పులివెందుల డిఎస్పి మురళి నాయక్**




పులివెందుల కదిలించే వార్త మే 26

సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణం లో ప్రశాంతం గా జరుపుకోవాలని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ పేర్కొన్నారు .ఈ సందర్భంగా డిఎస్పీ మురళీ నాయక్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ ఎలా ంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుగుతుందన్న ఆశా భావాన్ని వ్యక్తం చేస్తూ,. అన్ని మతాలకు సంబంధించి ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ముఖ్యంగా జంతువధ శాలల వద్ద ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలన్నారు.ఎలాంటి మతపరమైన, సున్నితమైన అంశాలను సూక్ష్మ దృష్టిలో చూడకుండా.. అన్ని మతాల ప్రజలుసహనం,సంయమనంతో సంతోషంగా. సాంప్రదాయాలను గౌరవించుకుంటూ బక్రీద్ పండుగ ను నిర్వహించుకోవాలన్నారు. అందులో భాగంగానే అన్ని మతాల చెందిన యువకులకు బక్రీద్ పండుగ నిర్వహణ, సంప్రదాయాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి మండలంలో కూడా పీఎస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి.. సంబంధిత పంచాయతీ,రెవెన్యూ, పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ పరిధిలో బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించండి

**- వారి ఉజ్జల భవిష్యత్తుకు సహకరించండి**

**- అవగాహన ర్యాలీలో ఎంఈఓ**






సింహాద్రిపురం కదిలించే వార్త మే 26

సింహాద్రిపురం గ్రామంలోఎంఈఓ ఖాదర్ భాష మరియు ప్రధాన ఉపాధ్యాయులు ప్రభు కుమారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పేరెంట్స్ తో కలసి మంగళవారం ర్యాలీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ప్రభుత్వ బడలపై అవగాహన కల్పిస్తూ నలుగురు విద్యార్థులను జిల్లా పరిషత్ హైస్కూల్ సింహాద్రిపురం నందు చేర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూపిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం అనేది వారి ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడం వంటిది అని,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఇంగ్లీష్ మీడియం బోధన, మరియు ఉచిత సదుపాయాలపై తల్లిదండ్రులలో విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు . ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా డిజిటల్ తరగతులు, మౌలిక వసతులను కల్పిస్తూ.. బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ బడుల్లో చేరేలా అధికారులు, ఉపాధ్యాయులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీ12 ఏళ్ల పాలనా కాలం ఒక చీకటి కాలం, రాహు కాలం.

**- కాక్రోచ్ జనతా పార్టీ ఫాలోయర్ల సంఖ్య ఇందుకు నిదర్శనం.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త మే 26

నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవి పగ్గాలు చేబట్టి ఈరోజుకి అనగా మే 26వ తేదీకి సరిగ్గా 12 సంవత్సరాలు పూర్తి అయింది.ఈ 12 సంవత్సరాల మోడీ పాలనా కాలం భారతదేశ చరిత్రలో ఒక చీకటి యుగమని, రాహుకాలం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం వేంపల్లి లో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ 12 సంవత్సరాలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని అన్నారు. భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ప్రధాన దేశమని, ఇటువంటి దేశంలో మోడీ పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలైందని, రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని, వ్యవసాయం గిట్టుబాటుగాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోందని,ఉద్యోగాలు,ఉపాధి లేక నిరుద్యోగులు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు డీజీలు, వంట గ్యాస్,ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్యులకు అందుబాటులో లేవని అన్నారు. మోడీ ప్రభుత్వం వాతల ప్రభుత్వంగా తయారైందని తులసి రెడ్డి విరుచుకుపడ్డారు. సిబిఐ, ఈడి, ఐటి, ఎలక్షన్ కమిషన్,తదితర రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, దుర్వినియోగం అయ్యాయని అన్నారు.మోడీ ప్రభుత్వం లీకుల ప్రభుత్వంగా, రద్దుల ప్రభుత్వంగా తయారైంది. మోడీ పాలనలో దాదాపు 89 సార్లు పరీక్ష పత్రాలు లీకయ్యాయని, దాదాపు 40 సార్లు పరీక్షలు రద్దు అయ్యాయని పేర్కొన్నారు.నీట్ లాంటి ప్రతిష్టాత్మక పరీక్షల పత్రాలు కూడా లీక్ కావడం,పరీక్ష రద్దు కావడం శోచనీయం. మోడీ పాలనా కాలంలో డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ పాతాళానికి పడిపోయింది. దేశం అప్పుల భారత్ అయింది. 1947 నుంచి 2014 వరకు 67 సంవత్సరాల లో భారత ప్రభుత్వం 45 లక్షల కోట్లు రూపాయలు అప్పు చేయగా కేవలం 12 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం అదనంగా 155 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం తలసరి ఆదాయంలో 142 వ స్థానంలో, ఆకలి సూచికలో 101 వ స్థానంలో, మానవాభివృద్ధి సూచికలో 130 వ స్థానంలో, సంతోష సూచికలో 144 స్థానంలో ఉండడం అత్యంత గర్హ నీయం. మోడీ 12 ఏళ్ల పాలనలో దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్యం కారణంగా జీవించడానికి యోగ్యము కాని స్థాయికి చేరుకోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం మీద అసంతృప్తి,అసమ్మతి తెలియజేసేటందుకు ఏర్పాటు అయిన సోషల్ మీడియా కాక్రోచ్ జనతా పార్టీకి కేవలం 7 రోజుల్లో 2 కోట్ల మంది ఫాలోయర్లు వచ్చారు. మోడీ ప్రభుత్వం పై ఏ స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత, అసంతృప్తి ఉందో దీన్ని బట్టి తెలుస్తోంది. ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గుణపాఠాలు నేర్చుకొని రాబోవు మూడు సంవత్సరాలలోనైనా సుపరిపాలన అందించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. లేకుంటే 2029 లోక్ సభ సార్వత్రిక ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం ఘోరమైన ఓటమిని చవి చూడక తప్పదని తులసి రెడ్డి హెచ్చరించారు.

# ఆలయాల అభివృద్ధికి కమీషనర్ హామీ.


**- టీ.టీ.డీ పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త మే 26

వేంపల్లె పాపాగ్ని నది ఒడ్డున వెలసి ఉన్న వృష బాచలేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ కు టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల క్రితం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పద్మనాభ ఆలయ కమిటీ సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి ని కలిసి వేంపల్లిలోని పలు ఆలయాల అభివృద్ధికి నిధులు ఇప్పించాలని వృషబాచలేశ్వర ఆలయంలో నాయి బ్రాహ్మణులను నియమించాలని విన్నవించారు. దీనిపై భాను ప్రకాశ్ రెడ్డి మంగళవారం దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు ఆలయ గాలిగోపుర నిర్మాణానికి ప్రాకార నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎద్దులకొండ మధ్య భాగంలో ఉన్న పద్మనాభ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని కమిషనర్ కు విన్నవించారు. అలాగే వృషభాచలేశ్వర దేవస్థాన అనుబంధ ఆంజనేయ స్వామి ఆలయంలో నాయి బ్రాహ్మణులను నియమించే చర్యలు తీసుకోవాలని కోరగా కమిషనర్ సానుకూలంగా స్పందించి ఆలయాల అభివృద్ధికి నిధులతో పాటు నాయి బ్రాహ్మణ నియమిస్తామని హామీ ఇచ్చినట్లు భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆలయాల అభివృద్ధికి నిధుల కోసం కమిషనర్ తో మాట్లాడి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న భాను ప్రకాశ్ రెడ్డి కి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ స్థానిక కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# బక్రీద్ పండుగ త్యాగానికి,భక్తికి ప్రతీక





పులివెందుల కదిలించే వార్త మే 26

ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలలో 'బక్రీద్' ఒకటి. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం జుల్ హిజ్జా నెల 10వ రోజున ఈ పండుగను జరుపుకుంటారు. సమాజంలో సమానత్వాన్ని,త్యాగ నిరతిని చాటిచెప్పడమే ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం. బక్రీద్ నేపథ్యం -- చారిత్రక విశిష్టతబక్రీద్ పం డుగ వెనుక ఒక గొప్ప త్యాగపూరిత చరిత్ర ఉంది.అల్లాహ్ (దేవుడు) ప్రవక్త అయిన ఇబ్రహీంను పరీక్షించాలనుకున్నాడు. అందు లో భాగంగా ఆయనకు అత్యంత ప్రియమైన వస్తువును త్యాగం చేయాలని కల ద్వారా ఆదేశించాడు.ఇబ్రహీం తనకు డెబ్బై ఏళ్ల వయసులో పుట్టిన ఏకైక కుమారుడైన ఇస్మాయిల్‌ను అల్లాహ్ కోసం బలి ఇవ్వడానికి సిద్ధపడ్డారు.తండ్రి ఇష్టాన్ని దైవాజ్ఞగా భావించి కుమారుడు కూడా సంతోషంగా ప్రాణత్యాగానికి అంగీకరించాడు. ఇబ్రహీం తన కుమారుడి గొంతుపై కత్తి పెట్టబోతుండగా,వారి నిశ్చల భక్తికి,త్యాగానికి అల్లాహ్ ప్రసన్నుడయ్యాడు.ఇస్మాయిల్ స్థానంలో ఒక జీవాన్ని (గొర్రె లేదా మేక) ఉంచి, ఆ బలిని స్వీకరించాడు.ఈ ఘటన మానవ ప్రాణాల బలిని నిరోధించి,కేవలం దైవం పట్ల ఉన్న భక్తిని,విశ్వాసాన్ని నిరూపించడానికి ప్రతీకగా నిలిచింది.ఆ త్యాగాన్ని స్మరిస్తూనే ప్రతి ఏటా బక్రీద్ పండుగను జరుపుకుంటారు.బక్రీద్ రోజున ముస్లింలు ఉదయాన్నే కొత్త బట్టలు ధరించి ఈద్గా లేదా మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ప్రపంచ శాంతి, సోదరభావం కోసం దువా (ప్రార్థన) చేస్తారు.ప్రార్థనల అనంతరం మేక,గొర్రె లేదా ఇతర పశువులను 'కుర్బానీ' (బలి) ఇస్తారు.కుర్బానీ ఇచ్చిన మాంసాన్ని మూడు సమాన భాగాలుగా విభజిస్తారు.?మొదటి భాగం పేదలకు,నిరుపేదలకు పంచుతారు.రెండవ భాగం బంధువులు, స్నేహితులకు ఇస్తారు.మూడవ భాగం తమ కుటుంబం కోసం ఉంచుకుంటారు.బక్రీద్ ఇచ్చే సందేశం బక్రీద్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదు,అది ఒక జీవన విధానాన్ని నేర్పుతుంది. సమాజంలో ఉన్న పేదవాడు కూడా పండుగ రోజున ఆకలితో ఉండకూడదనే ఉదాత్తమైన ఆశయం ఇందులో ఉంది.దైవ నిర్ణయానికి లోబడి జీవించడం,స్వార్థాన్ని, అహంకారాన్ని వదులుకోవడమే నిజమైన త్యాగమని ఈ పండుగ చాటిచెబుతుంది. ఈ పండుగ మానవాళికి శాంతి,కరుణ,మరియు పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాలని సందేశాన్ని ఇస్తుంది.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## - మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి





పులివెందుల కదిలించే వార్త మే 26

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఏ సమస్య తలెత్తిన తమ దృష్టికి వస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారంపులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పెద్దరంగాపురం గ్రామం నందు మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి గ్రామస్థులతో కలిసి పర్యటించారు, గ్రామం లో నెలకొన్న సమస్యలను వైయస్ మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు, పెండింగ్ లో ఉన్న యూజీడి పనులను , సి సి రోడ్లను పరిశీలించి ఎంపీ అవినాష్ రెడ్డి తో మాట్లాడి పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని హామీఇచ్చారు,ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసీపీ నాయకులు రాజుల పురుషోత్తం రెడ్డి, డీలర్ వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు వెన్నపూస రామకృష్ణ రెడ్డి, చంద్ర, అంకాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# క్షయ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ ఖాజా మొహిద్దీన్




పులివెందుల కదిలించే వార్త మే 26

క్షయ రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని టిబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్‌వో డాక్టరు ఖాజా మొహిద్దిన్ టీబీ డాక్టర్ జిషిత అన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం టిబీ ముక్త్ భారత్ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల బాకరాపురం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డీ ఎం హెచ్‌వో డాక్టరు ఖాజా మొహిద్దిన్ టీబీ డాక్టర్ జిషిత క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూక్షయ అంటువ్యాధి అని . ఇది గాలి ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతుందన్నారు. మైక్రో బ్యాక్టీరియ ట్యూ బెర్క్యు లసిస్ అనే బ్యాక్టీరియా ద్వారా సోకుతుందన్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులకు ప్రమాదం చూపుతుందన్నారు.సకాలంలో క్షయకు చికిత్స పొందాలని, లేదంటే మందులకు కూడా లొంగని మొండి వ్యాధిగా మారుతుందన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి వంటి లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ కేంద్రంలో సంప్రదించాలన్నారు. సకాలంలో చికిత్స చేసుకుంటే దీనిని పూర్తిగా నివారించవచ్చునన్నారు. క్షయ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా మందులు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డి పి హెచ్ ఓ సుబ్బారెడ్డి, ఎమ్ పి హెచ్ ఎస్ సతీష్ కుమార్ , టీవీ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# బండిపండుగ ఉత్సవం -- అడ్మిషన్ ర్యాలీ

## - ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యం




సింహాద్రిపురం కదిలించే వార్త మే 26

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంపొందించడం, ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా సింహాద్రిపురం జెడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో బండిపండుగ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ-1, ఎంఈఓ-2, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు కలిసి సింహాద్రిపురం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య, అర్హత కలిగిన ఉపాధ్యాయులతో బోధన వంటి సౌకర్యాలను ప్రజలకు తెలియజేశారు.ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని చాటిచెప్పే నినాదాలతో గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు నేడు కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, అడ్మిషన్లు పెంచడం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం తమ లక్ష్యమని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సింహాద్రిపురం గ్రామంలో నిర్వహించిన ఈ బండిపండుగ ఉత్సవం -- అడ్మిషన్ ర్యాలీ గ్రామ ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వాసాన్ని పెంచి, ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసే దిశగా విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర వినాశనం కోసం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలకు తెలుసు

## - ఆర్థిక అవసరాలను ఆసరాగా తీసుకొని క్రిస్టియానిటీలోకి వైయస్ వెంకటరెడ్డి కుటుంబం

## - భారతదేశానికి వ్యతిరేకంగా పనిచేసి బ్రిటిష్ వారి మన్ననలు పొందినది వైయస్ కుటుంబం

## - వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కావు

## - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త మే 26

ఆర్థిక అవసరాలను ఆసరాగా తీసుకొని క్రిస్టియానిటీలోకి వైయస్ వెంకటరెడ్డి కుటుంబం మారిందని, భారతదేశానికి వ్యతిరేకంగా పనిచేసి బ్రిటిష్ వారి మన్ననలు పొందినది వైయస్ కుటుంబమేనని, ప్రతిపక్ష నేతగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అరాచకాలు అనేకమని, రాష్ట్ర వినాశనానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న చర్యలను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వైయస్ కుటుంబ ప్రాపకంపై మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన తాత ముత్తాతల గురించి చెప్తున్నవన్నీ అబద్ధాలని,వారిది దౌర్జన్యాలు మరియు హత్యల చరిత్ర అని మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ నుండి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు.?ఈ సందర్భంగా రాంగోపాల్ రెడ్డి వైఎస్ కుటుంబానికి సంబంధించిన పలు సంచలన విషయాలను ప్రస్తావించారు.వైఎస్ జగన్ తాత అయిన వైఎస్ రాజారెడ్డి బ్రిటిష్ సైన్యానికి మద్రాస్ రెజిమెంట్‌లో పనిచేశారని,రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో జపాన్ బాంబు దాడులకు భయపడి మిలిటరీ నుండి పారిపోయి వచ్చారని, స్వాతంత్రోద్యమంలో పాల్గొనకపోగా,బ్రిటిషర్ల పంచన చేరిన చరిత్ర వారిదని రికార్డులను ఉటంకించారు.?1975లో రైల్వే కోడూరు పరిధిలోని మంగంపేట ముగ్గురాయి గనులను ఆక్రమించుకోవాలనే కుట్రతో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వెంకట నరసయ్యను కడప కోటి సర్కిల్‌లో హత్య చేశారని, ఈ వ్యవహారంలో కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో వైఎస్ రాజారెడ్డి,వైఎస్ రాజశేఖర్ రెడ్డిలపై కేసు (ఖీ×= చీశీ. 144/1975) నమోదైన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే కాకముందు నుంచే కడప జిల్లాలో బాంబుల సంస్కృతిని,ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రవేశపెట్టారని,అమాయకుల ఆస్తులను ధ్వంసం చేయడం, పంటలు నాశనం చేయడం ద్వారానే వారు ఆర్థికంగా ఎదిగారని విమర్శించారు. 2005 పులివెందుల మున్సిపల్ మరియు సహకార ఎన్నికల సమయంలో తమ ఇళ్లను డైనమైట్లతో పేల్చివేసి,అక్రమంగా జంట హత్యల కేసులు మోపి పోలీసులతో అమానుషంగా హింసింపజేశారని, నాడు పులివెందుల మెజిస్ట్రేట్‌ను ప్రలోభపెట్టి తప్పుడు మరణ వాంగ్మూలాలు సృష్టించారని,దీనిపై తాము సుదీర్ఘంగా పోరాడి సదరు మెజిస్ట్రేట్‌ను 2012లో విధుల్లోంచి డిస్మిస్ చేయించగలిగామని ఆధారాలతో సహా వివరించారు.వైఎస్ కుటుంబం తమ సొంత సామాజిక వర్గాన్ని లేదా బంధువులైన అవినాష్ రెడ్డి కుటుంబాన్ని కూడా కేవలం రాజకీయ అవసరాల కోసమే వాడుకుంటోందని,2014 వరకు వారికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా అణగదొక్కారని విమర్శించారు.?జగన్మోహన్ రెడ్డి తానేదో ఫ్యాక్షన్ బాధితుడినని చెప్పుకోవడం హాస్యాస్పదమని, నిజానికి తామంతా వైఎస్ కుటుంబ ఫ్యాక్షనిజానికి బలైన బాధితులమని రాంగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.ఇప్పటికైనా అబద్ధాలు చెప్పడం మానేసి వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు.

# వృషభాచలేశ్వర ఆలయ అభివృద్ధికి కమీషనర్ హామీ.



వేంపల్లె కదిలించే వార్త మే 26 వేంపల్లె పాపాఘ్ని నది ఒడ్డున వెలసి ఉన్న వృష బాచలేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ కు టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి విజ్ఞప్తి చేసినట్లు దేవస్థానం ఛైర్మన్ పివి రమణ తెలిపారు. ఇటివల వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై టిటిడి పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డిని కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఈనేపథ్యంలో భాను ప్రకాశ్ రెడ్డి మంగళవారం దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ను కలిసి వినతి పత్రం సమర్పించి దేవస్థానం అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు. వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన ఎద్దుల కొండపై ఆలయ ప్రాకారం, తూర్పు-పడమర గాలిగోపురాలు, ఫ్లోరింగ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని అలాగే ఎద్దులకొండ మధ్య భాగంలో ఉన్న పద్మనాభ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని కమిషనర్ కు విన్నవించారు. అలాగే వృషభాచలేశ్వర దేవస్థాన అనుబంధ ఆంజనేయ స్వామి ఆలయంలో నాయి బ్రాహ్మణులను నియమించే చర్యలు తీసుకోవాలని కోరగా కమిషనర్ సానుకూలంగా స్పందించి ఆలయాల అభివృద్ధికి నిధులతో పాటు నాయి బ్రాహ్మణ నియమిస్తామని హామీ ఇచ్చినట్లు భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆలయాల అభివృద్ధికి నిధుల కోసం కమిషనర్ తో మాట్లాడి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న భాను ప్రకాశ్ రెడ్డికి దేవస్థానం తరుపున కృతజ్ఞతలు తెలినట్లు దేవస్థానం ఛైర్మన్ పివి రమణ తెలిపారు.

# స్మార్ట్ కిచెన్ షెడ్ పనులను పరిశీలించిన పిడి.



వేంపల్లె కదిలించే వార్త మే 26 వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆవరణంలో నిర్మిస్తున్న స్మార్ట్ కిచెన్ షె డ్ పనులను డిఆర్ డిఏ పిడి రాజ్యలక్ష్మి పరిశీలించారు. మంగళవారం వేంపల్లెకు విచ్చేసిన డిఆర్ డిఏ పిడి రాజ్యలక్ష్మి రూ 38 లక్షలతో నిర్మాణం జరుగుతున్న స్మార్ట్ కిచెన్ పనులను పరిశీలించి కాంట్రాక్టర్ కు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే లోపు స్మార్ట్ కిచెన్ షెడ్ పనులు పూర్తి కావాలని ఆదేశించారు. పనులు కూడ నాణ్యతగా ఉండాలని కోరారు. అలాగే పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో పనుల పురోభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం వెంకటేశ్వర్లు, ఎఇ శ్రీనువాసులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# మసీదు ముత్తవలి రౌఫాను పరామర్శించిన మాజీ సర్పంచ్.



వేంపల్లె కదిలించే వార్త మే 26

వేంపల్లె మర్కస్ మసీదుకు చెందిన ముత్తవలి, మైనార్టీ నాయకుడైన అబ్దుల్ రౌఫాను మాజి సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వైసీపీ యవనేత రోహన్ నాగిరెడ్డిలు పరామర్శించారు. ఇటీవల కాలంలో మసీదు ముత్తవలి ఆర్ ఎంఎస్ అబ్దుల్ రౌఫా ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలు విరగడం జరిగింది. దీంతో కర్నూలు ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకొని వేంపల్లెలోని తన స్వగృహంలో విశ్రాంత తీసుకోవడం జరిగింది. ఈ సంఘటన విషయం తెలియడంతో మంగళవారం మసీదు ముత్తవలి అబ్దుల్ రౌఫా ఇంటికి మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వైసీపీ యవనేత రోహన్ నాగిరెడ్డిలు వెళ్లి పరామర్శించారు. అలాగే ఘటనపై కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకొని రౌఫా ఆరోగ్యంగా ఉండేందుకు కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముత్తవలిని పరామర్శించిన వారిలో మాజీ ఉపసర్పంచ్ మునీర్, వైసీపీ నేత భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి అలంకరణలో ప్రత్యేకత డబ్బులు రూపంతో అలంకరించిన



తిరుపతి కదిలించే వార్త 26 మే తిరుపతి జిల్లా, తిరుపతి పట్టణము నందు వెలసియున్న శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం నందు 2026 గంగజాతర తరువాత వచ్చు వారాలు సందర్భంగా రెండవ వారమైన మంగళవారం అనగా 26-05-2026వ తేదీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకము చేసి, తిరుపతి ఆర్యవైశ్య సంఘం వారి సహకారంతో సుమారు 50 లక్షల రూపాయల (?10, ?20, ?50, ?100, ?200,మరియు ?500) కరెన్సీ నోట్లతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ శ్రీ రామచంద్ర మోహన్ కుటుంబ సమేతముగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకొన్నారని, మరియు ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారని ఆలయ చైర్మన్ శ్రీ నైనార్ మహేష్ యాదవ్ మరియు కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# తిరుపతి బలిజనాడు కన్వీనర్ ఓవీ రమణ వ్యాఖ్యలపై తిరుపతి జనసేన ఇన్ చార్జ్ కిరణ్ రాయల్ ఆగ్రహం




తిరుపతి కదిలించే వార్త 26 మే

తిరుపతి లో ప్రెస్ క్లబ్లోకులంపై అభిమానం ఉండొచ్చు... కుల పిచ్చి ఉండకూడదు 2009 లో పి.ఆర్.పి లో మరియు 2104 లో జనసేనలో ఎందుకు రాలేదు.కాపుల కోసం పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టలేదుజనసేనకు కుల ముద్ర వేయొద్దు21 ఎమ్మెల్యేల్లో 10 మంది కాపులు, ఇద్దరు ఎంపీలు కూడా కాపులే, ఎమ్మెల్సీల్లో కూడా కాపు నేతలకు ప్రాధాన్యం ఇచ్చాం, దాదాపు 50 శాతం పదవులు కాపులకే దక్కాయి , మిగిలిన పదవులు అన్ని కులాలకు ఇచ్చాం టీడీపీ, వైసీపీలో కూడా అనేక మంది కాపు నేతలు ఉన్నారువివిధ పార్టీల్లో చీలిపోయిన ఉన్న కాపు నేతలను ఓవీ రమణ ఒక్కతాటిపైకి తీసుకురావాలిప్రజారాజ్యం సమయంలో కాపులంతా ఎందుకు ఒక్కచోట చేరలేదు?జనసేనలో కూడా అందరు కాపులు ఎందుకు చేరలేదు?అన్ని కులాలను కలుపుకుని వెళ్లే పార్టీ జనసేనఓవీ రమణ కుమారుడు పెద్దిరెడ్డి కుటుంబంతో ఇసుక వ్యాపారం చేసి కోట్లు సంపాదించారు వైసీపీ హయాంలో అక్రమ ఇసుక, గ్రావెల్ మైనింగ్ చేశాడు... అప్పుడు రెడ్డిలతో వ్యాపారం చేయొద్దని కుమారుడికి ఎందుకు చెప్పలేదుపవన్‌ను పిఠాపురంలో ఓడిస్తామన్న ముద్రగడ... చివరకు రెడ్డి కులంలోకి మారారుఓడిపోయినప్పుడు పవన్ వెంట లేని కాపు నేతలు... గెలిస్తే మాత్రం కులం పేరుతో ముందుకు రావొద్దు ఓవీ రమణ టీడీపీకి రాజీనామా చేసి పోరాటం చేయాలివిజయ్‌కు మద్దతు కులాలు, మతాలు ఒక్కటై గెలిపించుకున్నాయికాని ఏపీలో కాపులు అన్ని పార్టీల్లో ఉంటూ విడిపోయారు..వైసీపీ లో మరియు అని పార్టీ లో ఉన్న కాపులను తీసుకొని రండి పవన్ కళ్యాణ్ తో కలసి పనిచేస్తాం అని చెప్పు ధైర్యం ఉంటే. ఉచ్చిత సలహాల ఇవ్వడం చాలు మానుకో.

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక



# ఉలిమెళ్ల తోటలో ఏమి జరగలేదని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

**- వైసిపి బ్లాంక్ చెక్ ఆఫర్‌ను తిరస్కరించిన బీటెక్ రవి**

**- బీటెక్ రవిని కొనడం మీ వల్ల కాదు, మీ కుటుంబం వల్ల కూడా కాదు**

**- ఇప్పటివరకు 'పుష్ప 1' మాత్రమే అవసరమైతే 'పుష్ప 2, 3' కూడా చూపిస్తా**

**- పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి సవాల్**




పులివెందుల కదిలించే వార్త మే 26:

గత ఎన్నికల్లో తన ఓటమికి సొంత పార్టీ వారే వెన్నుపోటు పొడిచారని,వైఎస్సార్సీపీ నేతలు కోట్లు ఆఫర్ చేసినా లొంగకుండా ధర్మబద్ధంగా నిలబడ్డానని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి స్పష్టం చేశారు.మంగళవారం పులివెందులలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీ అవినాష్ రెడ్డిలపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడుతూవిజయసాయి రెడ్డి ని కలిసిన విషయం నిజమైతే ఆరు సంవత్సరాల పాటు ఎందుకు మౌనంగా ఉన్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి.2014 ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల సమయంలో పులివెందుల నియోజకవర్గానికి సంబంధించి ఉలిమెళ్ల తోటలో వైఎస్ జగన్, అవినాష్ రెడ్డిలతో తాను స్వయంగా సమావేశమయ్యానని రవి వెల్లడించారు.ఆ రోజు మీరు ఎ డబ్బులకు లాలూచీ పడి కస్నూరు ఎంపీటీసీని టిడిపి బ్యానర్‌పై ఏకగ్రీవంగా చేశారో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ కేసును హైకోర్టులో ఉపసంహరించుకునేందుకు నాకు, ఆదినారాయణ రెడ్డి కి బ్లాంక్ చెక్ ఆఫర్ చేసిన విషయం నిజం కాదా?ఉలిమెళ్ల తోటలో ఎలాంటి చర్చలు జరగలేదని జగన్ ప్రమాణం చేసి చెప్తే తాను రాజకీయాల నుండి తప్పుకోవడానికి సిద్ధమని సవాల్ విసిరారు. అమరావతి రాజధాని తీర్మానం సమయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని,లేదా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని వైఎస్సార్సీపీ పెద్దలు తనకు రూ 12 కోట్లు కాదు,ఏకంగా రూ 15 కోట్లు ఆఫర్ చేశారని బీటెక్ రవి సంచలన నిజం బయటపెట్టారు.ఈ విషయాన్ని అప్పట్లోనే చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లానని,చివరకు ఆ ప్రలోభాలకు లొంగకుండా అమరావతికి అనుకూలంగా, వైఎస్సార్సీపీ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేసి నిలబడ్డానని స్పష్టం చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో మొదటిసారి సీబీఐ విచారణ కోరుతూ కోర్టుకు వెళ్ళింది తానేనని రవి గుర్తుచేశారు.కేసు అడ్మిట్ అయిన తర్వాత భయపడిపోయిన వైఎస్సార్సీపీ ముఖ్య నేతలు తనతో పాటు ఆదినారాయణ రెడ్డి వద్దకు వచ్చి,కేసు వెనక్కి తీసుకుంటే బ్లాంక్ చెక్ ఇస్తామని,రూ 20 కోట్లు లేదా రూ 30 కోట్లు ఎంతైనా రాసుకోవచ్చని ఆఫర్ చేశారని వెల్లడించారు.ఆ ఆఫర్‌ను తిరస్కరించి కోర్టులో పోరాడబట్టే ఈరోజు జగన్ మోహన్ రెడ్డి,అవినాష్ రెడ్డిలు ముద్దాయిలుగా నిలబడ్డారన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అయినప్పుడు బ్రాహ్మణి స్టీల్స్‌కు సంబంధించిన ఎలక్ట్రికల్ వర్క్ కాంట్రాక్టును ఎల్ అండ్ టీ కంపెనీకి ఇప్పించినందుకు గాను వైఎస్సార్సీపీ నేతలు 5% కమిషన్ కింద రూ 15 కోట్లు మాట్లాడారని,అందులో అడ్వాన్స్‌గా వచ్చిన రూ 6 కోట్లతోనే జగన్ ఇల్లు కట్టుకున్నారని రవి ఆరోపించారు.తొమ్మిది నెలలు కష్టపడి అరటి పంట పండించే పులివెందుల అరటి రైతుల నుండి టన్నుకు ఇంత అని కమిషన్లు వసూలు చేసి వ్యాపారులతో చేతులు కలిపి రైతులను దోచుకున్న నీచమైన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని ధ్వజమెత్తారు.వైఎస్ వివేకా హత్య కేసులో సునీతమ్మ ఒత్తిడి పెంచడంతో,కేసు నుండి తప్పించుకోవడానికి,షెల్టర్ పొందడానికి తాను బీజేపీలోకి వెళ్తానని సాక్షాత్తు జగన్మోహన్ రెడ్డి తన చెల్లెలు సునీతతో అన్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.?గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో తనను రెండు సార్లు అక్రమంగా జైలుకు పంపినా,ప్రైవేట్ వ్యక్తులతో కిడ్నాప్ చేయించి ముసుగులు వేసి పిస్టల్స్ పెట్టి చంపుతామని బెదిరించినా తాను ఎక్కడా లొంగలేదని రవి గుర్తుచేశారు. జగన్ మోహన్ రెడ్డి లాగా తాను గోల్డెన్ స్పూన్‌తో పుట్టలేదని,ఒక సాధారణ టీచరు కొడుకుగా కష్టపడి పైకొచ్చానని,దమ్ముంటే తన సవాళ్లకు జగన్ నేరుగా సమాధానం చెప్పాలని బీటెక్ రవి సవాల్ విసిరారు. ఇప్పటివరకు 'పుష్ప 1' మాత్రమే చూశారు... అవసరమైతే 'పుష్ప 2', 'పుష్ప 3' కూడా చూపిస్తాం"

# మహిళల హక్కులు -- చిన్నారుల భద్రత, పోక్సో చట్టం, సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన.

**- పిల్లలతో ముఖాముఖి నిర్వహించి సందేహాలకు సమాధానాలు ఇచ్చిన జిల్లా ఎస్పీ**

**- శక్తి టీమ్స్, టోల్ ఫ్రీ నంబర్లు, భద్రతా యాప్‌లపై అవగాహన.**

**- పోక్సో, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం.**

**- చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడేవారిపై రౌడీషీట్లు నమోదు**

**- మహిళల భద్రతే తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం.**





తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 26 మే

తిరుపతి జిల్లా తిరుపతి తుడా కచ్చపి ఆడిటోరియంలో మహిళలు మరియు చిన్నారుల భద్రత, సాధికారత, చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, హాజరై మహిళలు, విద్యార్థినులు మరియు చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అత్యంత కట్టుబాటుతో పనిచేస్తోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్, సర్కిల్, సబ్ డివిజన్ పరిధిలో మహిళల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది మంది మహిళలను ప్రత్యక్షంగా కలుసుకుని భద్రత, చట్టపరమైన హక్కులు, అత్యవసర సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.మహిళలు మరియు పురుషులు సమాన అవకాశాలతో ముందుకు సాగినప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. చిన్ననాటి నుంచే పిల్లల్లో మంచి నడవడిక, పరస్పర గౌరవ భావన, బాధ్యతాయుతమైన ఆలోచనలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు కేవలం విద్య మాత్రమే కాకుండా మంచి వ్యక్తిత్వాన్ని కూడా అందించాల్సిన బాధ్యత ఉందని సూచించారు.ప్రస్తుతం సైబర్ యుగంలో సెల్ ఫోన్లు, సోషల్ మీడియా దుర్వినియోగం కారణంగా మహిళలు, చిన్నారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగంపై పర్యవేక్షణ కల్పించాలని, టెక్నాలజీని అవసరానికి మించి వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో శక్తి టీమ్స్ ద్వారా మహిళలకు భద్రతా యాప్‌లు, టోల్ ఫ్రీ నంబర్లు, అత్యవసర సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలి అనే అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలు పనిచేసే ప్రాంతాల్లో కమిటీలు ఏర్పాటు చేసి, సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే స్పందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడిన వారిపై రౌడీషీట్లు నమోదు చేయడం, కౌన్సెలింగ్ నిర్వహించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినులు, చిన్నారులు అశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవి మనోహరచారి శాంతి భద్రతలు డీఎస్పీలో భక్తవత్సలం తిరుపతి, శ్రీమతి శ్రీలత మహిళా పోలీస్ స్టేషన్ డాక్టర్ శ్రీమతి దుర్గాదేవి పోలీస్ డిపార్ట్మెంట్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫిజీషియన్ అలాగే సిఐలు విక్రమ్ .ఎస్బి రామకృష్ణ వేస్ట్. తమిమ్ అహ్మద్ మహిళా పోలీస్ స్టేషన్పాల్గొన్నారు

# తాతయ్య గుంట గంగమ్మకు భక్తి శ్రద్దలతో మరు పొంగల్లు

**- వివిధ వేషధారణలతో అలరించిన కళాకారులు.**

**- వర్షంతో కరుణించిన గంగమ్మ..**



తిరుపతి కదిరించే వార్త 26 మే తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో రెండవ మంగళవారం "మరు పొంగళ్ళు" కార్యక్రమం భక్తి, భవ్యం, ఆధ్యాత్మిక వైభవాలతో అత్యంత ఘనంగా జరిగింది. తిరుపతి నగర ప్రజల ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, పొంగళ్ళ సమర్పణలు నిర్వహిస్తూ భక్తులు అపారమైన భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. జాతర అనంతరం ఐదు మంగళవారాల పాటు మరు పొంగళ్ళు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్న నేపథ్యంలో, రెండవ మంగళవారం ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో కళకళలాడాయి. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు వివిధ పురాణ, ఆధ్యాత్మిక వేషధారణలతో భక్తి పరవశంగా ప్రత్యేక ఊరేగింపులో పాల్గొన్నారు. నేరేళ్లమ్మ ఆలయం నుండి ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక శోభాయాత్ర గంగమ్మ ఆలయం వరకు సాగింది. డప్పుల మోతలు, మంగళ వాయిద్యాలు, జై గంగమ్మ తల్లి నినాదాల మధ్య కళాకారులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. గత మంగళవారం వర్షం కుర వగా నేడు కూడా వర్షం పడడంతో కళాకారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గంగమ్మ జాతర అనంతరం ఐదు మంగళవారాల పాటు మరు పొంగళ్ళు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. సంప్రదాయ వేషధారణలతో కళాకారులు అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంప్రదాయాలు తరతరాలకు కొనసాగుతున్నాయని తెలిపారు.అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, రైతాంగం సుభిక్షంగా ఉండి, పంటలు పుష్కలంగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జయకుమార్ చైర్మన్ మహేష్ యాదవ్ రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ కళాకారులు, ముని సుబ్రహ్మణ్యం సిద్దవరం వెంకటాద్రి కారణాట మురళి, భాస్కరాచారి, గుణశేఖర్, వాసుదేవ రెడ్డి, రామ్ కుమార్, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కే ఎన్ రాజా, కృష్ణమూర్తి రెడ్డి, వాసు, చంగల్ రాయులు, శ్రావణి, జయమ్మ, పద్మావతి, సిద్ధమ్మ, జ్యోతి, భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# సహకార బ్యాంకులు, సబ్ రిజిస్ట్రార్లకు ఆదాయపన్ను శాఖ అవగాహన సదస్సు




తిరుపతి కదిలించే వార్త 26 మే

తిరుపతి నిఘా మరియు నేర పరిశోధన విభాగానికి చెందిన ఆదాయపన్ను శాఖ మంగళవారం సహకార బ్యాంకులు మరియు సబ్ రిజిస్ట్రార్ల కోసం అవగాహన సదస్సు నిర్వహించింది. ఆదాయపన్ను శాఖ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, అదనపు డైరెక్టర్ శంకర్ పాండే పర్యవేక్షణలో తిరుపతి ఆదాయపన్ను అధికారి శ్రీ ఎస్. ప్రదీప్ కుమార్ రెడ్డి తన బృందంలోని ఇన్‌స్పెక్టర్ శ్రీమతి మహాల మూర్తి, సూపరింటెండెంట్ వెంకటేష్‌లతో కలిసి ఈ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారి ఎస్. ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సహకార బ్యాంకుల్లో కస్టమర్లు నిర్వహించే ఖాతాలు, నగదు లావాదేవీలు మరియు ఫిక్స్‌డ్ డిపాజిట్‌లకు సంబంధించిన 2025-26 ఆర్థిక సంవత్సరపు వివరాలను మే 31 లోపు ఎస్ఎఫ్‌టీ (Statement of Financial Transaction - ఆర్థిక లావాదేవీ నివేదిక) ద్వారా ఆదాయపన్ను శాఖకు సమర్పించాలని సూచించారు.ప్రత్యేకంగా, 2025-26 సంవత్సరంలో రూ.30 లక్షలకు మించి జరిగిన నగదు లావాదేవీలు, ఎఫ్‌డీలు లేదా భారీ మొత్తాల నగదు జమలను తప్పనిసరిగా నివేదించాలని తెలిపారు.అలాగే, 01-04-2026 నుంచి రూ.45 లక్షలకు మించి జరిగిన ఆస్తుల కొనుగోలు, అమ్మకాలు లేదా రిజిస్ట్రేషన్ లావాదేవీల వివరాలను సబ్ రిజిస్ట్రార్లు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.ఆర్థిక లావాదేవీ నివేదికల్లో లోపాలు, తప్పుడు వివరాలు లేదా ఆలస్యం జరిగినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అధికారులు హెచ్చరించారు.ఈ సమావేశంలో చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన సహకార బ్యాంకుల సీఈఓలు, మేనేజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తిరుపతి, చిత్తూరు, సత్యసాయి, నెల్లూరు, అనంతపురం జిల్లాలకు చెందిన సబ్ రిజిస్ట్రార్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి అలంకరణలో ప్రత్యేకత డబ్బులు రూపంతో అలంకరించిన




తిరుపతి కదిలించే వార్త 26 మే తిరుపతి జిల్లా, తిరుపతి పట్టణము నందు వెలసియున్న శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానం నందు 2026 గంగజాతర తరువాత వచ్చు వారాలు సందర్భంగా రెండవ వారమైన మంగళవారం అనగా 26-05-2026వ తేదీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకము చేసి, తిరుపతి ఆర్యవైశ్య సంఘం వారి సహకారంతో సుమారు 50 లక్షల రూపాయల (?10, ?20, ?50, ?100, ?200,మరియు ?500) కరెన్సీ నోట్లతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ శ్రీ రామచంద్ర మోహన్ కుటుంబ సమేతముగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకొన్నారని, మరియు ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారని ఆలయ చైర్మన్ శ్రీ నైనార్ మహేష్ యాదవ్ మరియు కార్య నిర్వహణాధికారి ఎ. జయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కల్పవృక్ష వాహనంపై కోనేటిరాయుడి దివ్య దర్శనం

**- వాంఛిత ఫలాల ప్రసాదకుడై భక్తులను కటాక్షించిన శ్రీ గోవిందరాజస్వామి**





తిరుపతి రూరల్ కదిలించే వార్త 26

తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన మంగళవారం ఉదయం శ్రీ గోవిందరాజస్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉదయం 7 గంటల నుండి వైభవంగా సాగిన వాహనసేవలో గజరాజులు ముందుండగా, మంగళవాయిద్యాలు, కోలాటాలు, గోవింద నామస్మరణల నడుమ మాడవీధులు ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడాయి. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారి అనుగ్రహం పొందారు.ప్రకృతికి ప్రాణాధారమైన వృక్షాలలో కల్పవృక్షం అత్యున్నతమైనదిగా పురాణాలు వర్ణిస్తాయి.సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ నిర్వహించనున్నారు.సర్వభూపాల వాహనంపై రాత్రి దివ్య దర్శనంధర్మపాలనకు దివ్య సందేశమిచ్చే గోవిందుడురాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామివారు సర్వభూపాల వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. "రాజా ప్రజారంజనాత్" అన్న సూక్తికి అనుగుణంగా ప్రజలను రక్షించి ధర్మాన్ని స్థాపించేవారే నిజమైన పాలకులని ఈ వాహనసేవ ద్వారా స్వామివారు సందేశమిస్తారు. కలియుగంలో దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సర్వలోకాల అధిపతిగా సర్వభూపాల వాహనాన్ని అధిరోహించి భక్తులను అనుగ్రహిస్తారని ఆగమశాస్త్రాలు పేర్కొంటాయి.మే 27న వైభవంగా గరుడసేవతిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవంగా జరిగే గరుడసేవ బుధవారం రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహించనున్నారు. గరుడవాహనంపై స్వామివారి దివ్య దర్శనాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, ఏవీఎస్వో శ్రీ ఆర్. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు శేషగిరి, చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయరావు, శ్రీ రంజిత్, పలువురు అధికారులు, శ్రీవారి సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పట్టణంలో విస్తృత ఫుల్ పెట్రోలింగ్.

**- ఎస్ఐ తాహిర్ హుస్సేన్.**



వేంపల్లె కదిలించే వార్త మే 26 వేంపల్లె పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలిగించేలా వాహనాలు రోడ్లపై పెడితే అలాంటి వారికి ట్రాఫిక్ చలానాలు మరియు కఠిన చర్యలు తప్పవని వేంపల్లె యస్ ఐ తాహిర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా వేంపల్లె లో ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సాధించారు. వేంపల్లెలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ నుండి నాలుగు రోడ్ల కూడలి ప్రాంతంలో మరియు స్టేట్ బ్యాంకు వరకు అంతరాయం కలిగించేలా రోడ్లపై వాహనాలు నిలిపిన, ట్రాఫిక్ అంతరాయం కలిగించేలా బోర్డులు,బైకులు, తోపుడు బండ్లు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల వద్ద మోటార్ బైకులు కూడా క్రమ పద్ధతిలో రాకపోకలకు అందరం కలగకుండా పార్కింగ్ చేసుకోవాలన్నారు. రోడ్డు పనులు జరుగుతున్న కారణంగా ప్రజలు అందరూ సహకరించాలని కోరారు.


# అనంతపురం జిల్లా టిడిపి పార్టీ నాయకులు రెడ్డెప్పగారి శ్రీనివాస్ రెడ్డి కి ఘన స్వాగతం.




కడప మే 26 కదిలించే వార్త

అనంతపురం-హిందూపురం పార్లమెంటరీ నియోజకవర్గాల జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాస్ రెడ్డి అనంతపురంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ఈ సందర్భంగా అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , మరియు ఏడిసి బ్యాంకు చైర్మన్ కేశవ రెడ్డి మాజీ రాష్ట్ర అధికారిక ప్రతినిధి ఆలం నర్సా నాయుడు తదితర ముఖ్య నాయకులు, పసుపు శ్రేణులు కలిసి శ్రీనివాస్ రెడ్డి కి సాదరంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలపై నాయకులతో కలిసి ఆయన చర్చించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-147



దానగుణసమాయుక్తః పుంసాం మాన్యో భవేత్సదా ।
లోభబద్ధమనస్కస్య న శాంతిర్న సుఖం భవేత్ ॥
తాత్పర్యం.
దానం చేసే మనసు సదా గొప్ప గౌరవాన్ని పొందుతుంది.
లోభం మనసుకు శాంతిని, సుఖాన్ని దూరం చేస్తుంది.
పంచుకోవడం ఆనందాన్ని పెంచుతుంది.దానం కరుణను పెంపొందిస్తుంది.స్వార్థం ఒంటరితనాన్ని పెంచుతుంది.
సహాయం చేయడం మానవత్వానికి గుర్తు.
-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# నెల్సన్ మండేలా ఎక్షలెన్స్ ఐకాన్ అవార్డు అందుకున్న డా. గంప హన్మ గౌడ్



కడప/పాండిచ్చేరి మే 26 కదిలించే వార్త

నిజామాబాద్ జిల్లా వాసి సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ జనరల్ సెక్రటరీ డా. జి. హన్మ గౌడ్ పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో " ఆసియాన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ " వారు నెల్సన్ మండేలా సేవా ఎక్షలెన్స్ ఐకాన్ అవార్డును సామజిక సేవ, లీగల్ సర్వీస్ మరియు బిజినెస్ మేనేజ్మెంట్ సర్వీస్ పైన ప్రధానం చేశారు. ఈ సందర్భంగా హన్మ గౌడ్ మాట్లాడుతూ తాను సామాజిక సేవా కార్యక్రమాల్లో అలాగే వ్యాపార రంగాల్లో చేసిన సేవలను, మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం అందేలా పని చేసినందుకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు గుర్తించి నెల్సన్ మండేలా సేవా రత్న అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడు ఇంతటి గొప్ప అవార్డు రావడానికి సహకారం అందించిన తమ ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి పెద్దలకు, యూనివర్సిటీ ప్రతినిధులకు, యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎచ్చర్ల ఎమ్మెల్యే ఎన్ఈ ఆర్





కదిలించే వార్త :- రణస్థలం మే - 26, న్యూ ఢిల్లీలో వికసిత్ భారత్ ఏ2047' జాతీయ వర్క్ షాఫ్ లో ఎచ్చర్ల శాసన సభ్యులు గౌరవ శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ పాల్గొన్నారు.దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్ గుల్మోహర్ హాల్‌లో నేషన్ ఫస్ట్ పాలసీ రీసెర్చ్ అండ్ చేంజ్ (ఎన్ ఎఫ్ పి ఆర్ సి) ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం 'వికసిత్ భారత్ ఏ2047లో భాగంగా ఆరోగ్య మరియు విద్యా సంస్కరణల పురోగతి' అనే అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ గారు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ విద్యార్థులకు మే 21 నుండి 31 వరకు ఏ టి సి 4 వ క్యాంప్

**- ఎన్‌సీసీ విద్యార్థులు దేశానికి గొప్ప ఆస్తి కావాలి**

**- ఎన్‌సీసీ కెడేట్లు క్రమశిక్షణ, సేవాభావం, లక్ష్యసాధనతో ముందుకు సాగాలి**

**- ఉన్నతమైన కలలు కనండి... వాటిని సాధించే వరకు కృషి చేయండి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి రూరల్ కదిలించే వార్త 26 మే

తిరుపతిలో ఎన్‌సీసీ విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావం, ఆత్మవిశ్వాసంతో దేశానికి గొప్ప ఆస్తి కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఎన్‌సీసీ గర్ల్స్ బెటాలియన్‌లో నిర్వహించిన ఏటిసి 4 వ క్యాంప్ కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అనూజ్ వాద్వా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఎన్‌సీసీ విద్యార్థులకు మే 21 నుండి 31 వరకు ఏటిసి 4వ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంప్ లో ఆంధ్రప్రదేశ్ లోని 5 జిల్లాలకు సంబంధించి దాదాపు 600 మంది ఎన్ సి సి విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. ఎన్‌సీసీ గర్ల్స్ బెటాలియన్ క్యాంపస్‌కు రావడం ఆనందంగా ఉందని, రాష్ట్రంలోనే ఉత్తమ క్యాంపస్‌లలో ఒకటిగా ఈ క్యాంపస్ ను తీర్చిదిద్దేందుకు నిర్వాహకులు ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. తాను కూడా పాఠశాల దశలో ఎన్‌సీసీలో చేరానని, మొదట యూనిఫామ్ ఆకర్షణతో చేరినా, తర్వాత ఎన్‌సీసీ అసలు లక్ష్యం ఏమిటో అర్థమైందన్నారు. ఎన్‌సీసీ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ఎన్‌సీసీ కేవలం సర్టిఫికెట్ల కోసం మాత్రమే కాదని, దేశానికి అవసరమైన సమయంలో ముందుండి సేవ చేయాలనే భావనను పెంచుతుందని పేర్కొన్నారు. వరదలు, భూకంపాలు, విపత్తులు, వీఐపీ పర్యటనలు వంటి సందర్భాల్లో ఎన్‌సీసీ కేడెట్లు ముందుండి సేవలందిస్తారని తెలిపారు. ఎన్‌సీసీ చేరడం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని, కెరీర్ పరంగా అదనపు అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. ఎన్‌సీసీ చేసిన తర్వాత విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధనపై దృష్టి, నాయకత్వ లక్షణాలు మరింత పెరుగుతాయన్నారు. "సర్వీస్ టు నేషన్, సర్వీస్ టు హ్యూమానిటీ" అనే భావన ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు సమాజంలోని అత్యంత పేదవారికి ఉపయోగపడే పనులు చేయాలనే దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే తమ భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. "ఎయిమ్ లేకపోతే జీవితంలో దిశ ఉండదు. పెద్ద కలలు కనండి, ఉన్నత లక్ష్యాలను పెట్టుకోండి" అని పిలుపునిచ్చారు.కమాండింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజాసేవా భావన, పట్టుదల మరియు కష్టపడి సాధించిన విజయాలకు ప్రతిరూపంగా నిలిచిన జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారి సందర్శన క్యాడెట్లకు గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. దేశానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉండే బాధ్యతగల, క్రమశిక్షణ కలిగిన యువతను తీర్చిదిద్దడంలో బెటాలియన్ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులోకి పందుల దొంగల ముఠా


**- పందుల యజమానిపై బీరు బాటలతో, రాళ్లతో దాడి**

**- ఒకరికి గాయాలు, పలు వాహనాలు ధ్వంసం**

**- బత్తలపల్లి వద్ద దొంగను పట్టుకున్న సీఐ శ్రీరామ్**

**- పరారీలో ఉన్న మిగతా దొంగలు**

**- అదుపులోకి తీసుకుంటాం అన్న సీఐ శ్రీరామ్**





**పులివెందుల కదిలించే వార్త అర్బన్ మే 26**

పులివెందుల పట్టణములో మంగళవారం తెల్లవారుజాముున బులోరా వాహనంలో చందమామ డాబా సమీపంలో కొంతమంది వ్యక్తులు పందులు పడుతున్నారని పందుల యజమాని అంజన్నప్పకు సమీప బంధువు సమాచారం ఇవ్వగా ఈ టైంలో ఇక్కడ ఏం చేస్తున్నారు అని వారిని ఆయన ప్రశ్నించగా అతనిపై సీసాలతో దాడి జరిపారు. వెంటనే అంజన్నప్ప వారి కుమారులు అక్కడికి చేరుకుని వారిని వెంబడించారు. పందుల దొంగలు వారిపై రాళ్లు సీసాలు విసురుకుంటూ వెళుతూ గట్టిగా కేకలు వేస్తూ అధిక స్పీడ్ తో వాహనం నడుపుకుంటూ వెళ్లారు. వెంటనే అంజన్నప్ప పోలీసులకు సమాచారాన్ని అందజేశారు. వెంటనే పోలీసులు వారికోసం వెతకడం మొదలుపెట్టారు. వెంటనే అంజన్నప్ప శరవనిలో పోలీసులకు నల్లపురెడ్డి పల్లె మీదుగా వెళ్తున్నారని చెప్పడంతో వారు వెంటనే నల్గొండ వారి పల్లె గ్రామ సమీపంలోని ఒక వ్యక్తికి తెలియజేశారు .ఆ వ్యక్తి మన సొంత వాహనాన్ని అడ్డంగా పెట్టిన పందుల దొంగలు కారును గుద్దుకుంటూ వెళ్లారు. అంబకపల్లి గ్రామం వద్ద గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో వారు రోడ్డుకు అడ్డంగా రాళ్లు పెట్టారు. రాళ్లను కూడా పందుల దొంగలు లెక్కచేయకుండా బొలెరో వాహనంతో ఎదిరించుకుంటూ వెళ్లారు. దొరిగిల్లు మీదుగా వారు వాహనాన్ని తిప్పారు. గ్రామాలలో ట్రాక్టర్ అడ్డంపెట్టిన కూడా ట్రాక్టర్ను గుద్ది రివర్స్ చేసుకుని ముదిగుబ్బ రూట్ కు వెళ్లారు. కొంతమంది వ్యక్తులు ద్విచక్ర వాహనాలలో వారిని వెంబడిస్తే ద్విచక్ర వాహనదారులను గుద్ధి వాహనం నిలబెట్టకుండా స్పీడ్ గా వెళ్లడంతో పల్లెల్లో ప్రజలందరిని భయభ్రాంతులకు గురిచేస్తూ దొంగలు బీభత్సం సృష్టించారు. అయినా కూడా వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సీఐ శ్రీరామ్ వారిని వెంబడిస్తూ వెళ్లారు. పోలీసు వాహనానికి పందుల యజమాని వాహనానికి దొరక్కుండా దొంగలు వాహనంపైరాళ్లు, సీసాలు విసురుకుంటూ వెళ్లారు. బత్తలపల్లి సమీపంలో పందుల యజమాని అంజనప్ప వాహనాన్ని వారు తగిలించడంతో వాహనం పూర్తిగా ఒక సైడు అణిగిపోయి తరంగాకుండా అయిపోయింది. ఆ గుద్దినప్పుడు బొలెరో వాహనానికి రెండు టైర్లు ఊసిపోయాయి. పందుల దొంగలు ఇక రండిరా మా బార్డర్ లోకి వచ్చారు మీ కథ చూస్తామంటూ వారిపై రాళ్ళూరవడం మొదలుపెట్టారు. పందుల యజమానులు వాటిని లెక్కచేయకుండా వారిపైకి వెళ్లడంతో కొంతమంది పరుగులు తీశారు. వారిని పోలీసులు వెంబడించారు. కొంతమంది వ్యక్తులు మలమూత్ర విసర్జన చేస్తున్న వ్యక్తి బండిని ఎక్కి పారిపోయినట్టు అక్కడ ఉన్న వ్యక్తులు తెలిపారు. ఒక వ్యక్తి సీఐ శ్రీరామ్ అదుపులోకి తీసుకొని మిగతా వారి కోసం గాలింపులు మొదలుపెట్టారు. దొంగల బీభత్సవం గురించి లోకల్ పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి పోలీసులు చేరుకుని వారి గురించి విచారణ చేపట్టారు. దొరికిన వ్యక్తిని సీఐ శ్రీ రామ్ అనంతపురానికి తీసుకువెళ్లి మిగతా వారి కోసం ఎంక్వయిరీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనాపటికి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇలాంటి దొంగలను కఠినంగా శిక్షించాలని ప్రజల కోరుతున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు పులివెందులలో రెండు మూడు జరిగినట్లు కూడా సమాచారం.

# 13, 14, 15, డివిజన్లో వర్చువల్ మహానాడు కార్యక్రమం విజయవంతం చేయాలి.

**- రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్**



**కడప మే 26 కదిలించే వార్త** కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, టిడిపి రీజినల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి ల ఆదేశాలనుసారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై స్టేట్ డైరెక్టర్ చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్ ఆధ్వర్యంలో 13 14 15 డివిజన్లో క్లస్టర్, ఇన్చార్జిల వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ క్లస్టర్లకు, సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అలాగే మాజీ కార్పొరేటర్ 15 డివిజన్ టిడిపి నాయకుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 27 28 తేదీలలో శివానందపురం లో జరుగు మహానాడు వర్చువల్ కాన్ఫరెన్స్ కార్యక్రమం కు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నవి.కావున టీడీపి పార్టీ నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు వారి వారి పరిధిలో హాజరై తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టత్మాకంగా నిర్వహించే ఈ వర్చువల్ వేడుకలని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

# బి ఎల్ ఏ బూతు జెంట్లకు ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమం




**కడప మే 26 కదిలించే వార్త** కడప నగరంలోని రవీంద్ర నగర్ యూఎస్ మహల్ కళ్యాణ మండపంలో నూతన ఓట్ల చేరికలు మరియు తొలగింపులపై (బిఎల్ఏ లు ) బూత్ ఏజెంట్లకు ఎస్ఐఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించాము.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, సీఈసీ సభ్యులు కే.సురేష్ బాబు, కడప నగర మాజీ మేయర్ పాక సురేష్, రాష్ట్ర కార్యదర్శి , రాయలసీమ జోన్ ఇంచార్జ్ చల్లా మధు, కడప నియోజకవర్గ అబ్జర్వర్ గురు మోహన్ ,ఎస్ఈసి సభ్యులు డాక్టర్ సోహెల్ అహ్మద్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ ఉమర్, అనిల్ పాల్గొని బూత్ స్థాయి నాయకులకు దిశానిర్దేశం చేశారు.ప్రతి ఒక్క బూత్ లెవెల్ ఏజెంట్ అత్యంత జాగ్రత్తతో ప్రతి ఓటును మ్యాపింగ్ చేయించాలి.నాయకులు మాట్లాడుతూ ఓటు హక్కు కల్పించడం ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా చేయాలని, పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో (బిఎల్ఏ ఎస్) బూత్ లెవెల్ ఏజెంట్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, జోన్ మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ఇతర వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, మహిళ నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పామ్ వైపు మొగ్గు చూపాలి

**- జిల్లా ఉద్యాన అధికారి,సతీష్**



**కడప మే 26 కదిలించే వార్త** రైతుకు ఆయిల్ పామ్ సాగు పైన జిల్లా ఉద్యాన అధికారి సతీష్ అవగాహన కల్పిస్తూ పామ్ తోటలలో అంతర పంటలకు, ఎరువుల రాయితీ ఎకరాకు 4200 రూపాయలు ఇస్తున్నామని సతీష్ తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా మైలవరం మండలం తొర్రివేముల గ్రామంలో ఆయిల్ పంప్ టోటల్ సందర్శించి చెన్నప్ప అనే రైతుకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ రైతు ధర 23000 రూపాయలుగా ఉందని,కావున మైలవరం మండలంలోని రైతు లు ఆయిల్ పామ్ వైపు మొగ్గు చూపాలని సతీష్ తెలిపారు. రియా ఆగ్రోస్ ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ హరీష్ కి రాబోయే రోజుల్లో ఆయిల్ పామ్ విస్తీర్ణం పెరిగేలా చర్యలు చేపట్టాలని నిర్ధేశించారు. ఆయిల్ పామ్ మొక్కలు ఉచితంగా అందిస్తున్న ఈ పథకం లో మైలవరం మండలం లో ఇప్పటికే 125 ఎకరాలకు పైగా రైతులు మొగ్గు చూపి నాటుకున్నారని మరియు డ్రిప్ కూడా 10 ఎకరాల వరకు 90శాతం రాయితీ తో అందచేస్తున్నామని ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి వివరించారు.ఈ క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా రియా ఆగ్రోస్ ప్రతినిధులు గురు ప్రసాద్ ,ఉద్యాన సహాయకులు హరి ప్రసాద్,జగదీశ్ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలి

**- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - SIR-2026 పై సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సాయి ప్రసాద్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్.**

**- జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓటర్ల జాబితా మ్యాపింగ్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి**

**- తిరుపతి జిల్లా నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**




**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 26 మే**

తిరుపతిలో కలెక్టరేట్ కార్యాలయంలో 2002 ఓటర్లు జాబితా లోని ఓటర్ల లిస్టు కి ప్రస్తుత ఓటర్ల లిస్టు కి సంబంధించిన మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ తెలిపారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ూ×=,–2026 ప్రక్రియ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి జజూా వివేక్ యాదవ్, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా (SIR) 2002 ఓటర్లు జాబితా లోని ఓటర్ల లిస్టు కి ప్రస్తుత ఓటర్ల లిస్టు కి సంబంధించిన మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఈ ప్రక్రియకు సంబంధించి ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు, బి ఎల్ వో లు చేత ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన చేసేలా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారి ఆదేశాలకు మేరకు ఏ ఈ ఆర్ లు, బి ఎల్ ఓ లు తో ఓటర్ల జాబితా మ్యాపింగ్ పై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిఆర్ఓ నరసింహులు తో పాటు ఏడు నియోజకవర్గాలు చెందిన ఈ ఆర్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవ.. దశాబ్దాల నిరీక్షణ, ఇబ్బందులకు తెర

- హంపాపురం-చిగిచెర్ల మార్గంలో బీటీ రోడ్డు నిర్మాణం
- పండుగ వాతావరణంలో వర్షంలోనే బిటి, సిసి రోడ్ల ప్రారంభోత్సవాలు
- ఎమ్మెల్యే సునీతకు గ్రామస్తుల ఘన స్వాగతం, కృతజ్ఞతలు
- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్న ఎమ్మెల్యే సునీత







**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, మే 26 :**

గత కొన్ని దశాబ్దాలుగా గుంతలు పడ్డ మట్టి రోడ్డులో నరకం చూసిన ప్రజలకు ఉపశమనం లభించింది. ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో గ్రామస్తుల్లో ఆనందం కనిపించింది. రాప్తాడు మండలం, హంపాపురం గ్రామం నుంచి చిగిచెర్ల గ్రామంలోకి వెళ్లే మార్గంలో గుంతలు పడ్డ రోడ్డుతో గత కొన్నేళ్లుగా గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా.. కచ్చితంగా రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆమె హంపాపురం గ్రామంలోని బీసీ హాస్టల్ సమీపం నుంచి అనంతపురం - ధర్మవరం వయా చిగిచెర్ల లింక్ రోడ్డు వరకు కోటి రూపాయలతో బీటీ రోడ్డు నిర్మించారు. అదే రోడ్డు నుంచి ఆంజనేయస్వామి దేవస్థానం వరకు మరియు గ్రామంలో రూ.33 లక్షలతో సీసీ రోడ్డు కూడా నిర్మించారు. మంగళవారం రోజు ఈ రోడ్ల ప్రారంభోత్సవాలు ఒక పండుగ వాతావరణంలో జోరుగా కురుస్తున్న వర్షంలోనే జరిగాయి. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ, టపాసులు కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈనెల 28వ తేదీన పరిటాల సునీత జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న తమ కష్టాన్ని గుర్తించి రోడ్డు వేసినందుకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. 23 నెలల కాలంలో నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. ఏ గ్రామంలో కూడా తమకు రోడ్డు సమస్య ఉందని చెప్పని విధంగా నిధులు తీసుకొచ్చి నిర్మాణాలు చేస్తున్నట్టు చెప్పారు. హంపాపురం పరిధిలోనే రూ.2.90 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేసినట్లు చెప్పారు. ఇంత పెద్ద స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనించాలన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలే గుర్తించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# అధినేత చంద్రబాబు ఏ కార్యక్రమం చేసినా వినూత్నంగానే ఉంటుంది

- ప్రపంచ రాజకీయ పార్టీలకు మహానాడు ఆదర్శంగా నిలుస్తుంది
- జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి
- జగన్ పై బిఎన్ఎస్ చట్టం కింద కేసులు నమోదు చేయాలి
- ఈ మహానాడు గిన్నిస్ బుక్ రికార్డులో స్థానం పొందుతుంది.. టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు
- దేశం మొత్తం ఏపీ వైపు చూస్తోంది.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ




**అనంతపురం, కదిలించే వార్త, మే 26 :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఏ కార్యక్రమం చేసినా వినూత్నంగానే ఉంటుందని... ఉమ్మడి అనంతపురం జిల్లా జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జోనల్ కోఆర్డినేటర్ గా నియమింపబడిన తర్వాత తొలిసారి ఆయన అనంతపురం జిల్లా కేంద్రానికి వచ్చారు. జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పూల నాగరాజు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పార్టీ కార్యాలయంలో మహానాడు కార్యక్రమానికి సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక మాంద్యం దృష్ట్యా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు.. వర్చువల్ విధానంలో ఈసారి మహానాడు నిర్వహించబోతున్నారన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా ఈ విధంగా ఆలోచించ లేదన్నారు. పొదుపు చర్యలపై ప్రజలతోపాటు, ఇతర రాజకీయ పార్టీలకు కూడా ఆదర్శంగా ఉండేలా ఈ మహానాడు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలో మహానాడుకు సంబంధించిన సమావేశాలు ఉంటాయని.. ఇప్పటికే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏర్పాట్లు పూర్తయినట్లు వివరించారు. మరోవైపు వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి అసలు ఏం కావాలో అర్థం కావడం లేదన్నారు. నిన్నటి వరకు ఆయన కుటుంబం గాంధీ వారసత్వం నుంచి వచ్చినట్టుగా మాట్లాడారని.. అయితే దీనికి వారం రోజుల నుంచి వస్తున్న కౌంటర్లు చూసి ప్రజలు వైఎస్ కుటుంబం అంటే ఏంటో అర్థం చేసుకున్నారన్నారు. ఇప్పుడు తాజాగా మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని దీనిపై సిబిఐ ఎంక్వయిరీ వేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టారని... 16 వేల మందికి పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారన్నారు. ప్రస్తుతం ఆ 16 వేల మందితోపాటు వారి కుటుంబ సభ్యులు ఆనందంగా ఉన్న సమయంలో డీఎస్సీలో అక్రమాలు అంటూ జగన్ కొత్త వాదన తీసుకొచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ కు చెడ్డ పేరు తీసుకురావాలన్న ఉద్దేశంతోనే ఆయన ఇలా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ ప్రభుత్వం చేపట్టిన దానిపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్న జగన్ పై బిఎన్ఎస్ చట్టం కింద కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. లేకుంటే ఆయన పదేపదే ఇలా దుష్ప్రచారం కొనసాగిస్తూనే ఉంటారన్నారు. ఆయనపై ఇప్పటికే సిబిఐ 11 కేసులు నమోదు చేసిందని ఈ కేసుల విచారణ పూర్తయితే జగన్ ఎక్కడుంటారో ఒకసారి ఆలోచించుకోవాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి మహానాడు కార్యక్రమాన్ని డిజిటల్ ద్వారా నిర్వహిస్తున్నారని చెప్పారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్న నాయకులు, కార్యకర్తలంతా ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. తొలిసారిగా ప్రపంచంలోనే ఎవరూ చేయని విధంగా మహానాడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇది గిన్నిస్ బుక్ లో స్థానం పొందుతుందని ఆయన అన్నారు. ఈ నిర్ణయం వల్ల కోట్ల రూపాయల మేర డీజిల్ ఆదా అవుతుందని పూల నాగరాజు అన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపు మేరకు పొదుపు చర్యలు పాటిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా డిజిటల్ రూపంలో ఒక భారీ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయిలోని కార్యకర్త వద్ద నుంచి క్లస్టర్ ఇన్చార్జి వరకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. దేశం మొత్తం ఈ కార్యక్రమం వైపు చూస్తోందని అంబికా అన్నారు. రెండు రోజులపాటు జరగబోయే మహానాడులో పార్టీ తీర్మానాలు, నిర్ణయాలు అమలు అయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. స్త్రీ శక్తి, కార్యకర్త నా అధినేత అన్న అంశాల మీద ఈసారి ప్రధానంగా మహానాడు ఉంటుందని ఎంపీ అంబికా తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటే స్వామిదాసు, మాజీ జానపద అకాడమీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ, మాజీ టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, టిడిపి వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ కు జయప్రదం చేద్దాం

- చెత్తను క్లీన్ స్వీప్ చేద్దాం - మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, తాడిపత్రి బస్టాండ్ మార్కెట్ ఏరియా ప్రత్యేక శుభ్రత చర్యలు
- నగరపాలక సంస్థ కమీషనర్ జస్వంతరావు




**అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, మే 26 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ శ్రీ య. జస్వంత రావు పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ పారిశుద్ధ్యానికి సంబంధించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 3వ సర్కిల్ పరిదిలో టవర్ క్లాక్ వద్ద మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ మరియు 5వ సర్కిల్ పరిదిలో తాడిపత్రి బస్టాండ్ మార్కెట్ ఏరియా పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో రోడ్ల పరిశుభ్రత పనులతో పాటు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ క్రింద భాగంలో ఉన్న పార్కింగ్ ప్రదేశం, షాపుల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త చెదారం, చెత్తకుప్పలను ప్రత్యేక సిబ్బందితో తొలగించేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా మార్కెట్ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత కట్టుదిట్టంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 5వ సర్కిల్ పరిధిలోని తాడిపత్రి బస్టాండ్ మార్కెట్ ప్రాంతంలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచేందుకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. మార్కెట్ ప్రాంతంలో రోడ్లపై, దుకాణాల ముందు మరియు ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాలలో పేరుకుపోయిన చెత్త చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు ఇతర మురుగును పారిశుద్ధ్య సిబ్బంది పూర్తిగా తొలగించారు. అనంతపురం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి నగర ప్రజలందరూ కూడా చెత్తను రోడ్లమీద గాని, కాలువలలో గాని వేయకుండా నగరపాలక సంస్థ చెత్త సేకరణ వాహనం వచ్చినప్పుడు ఇవ్వాల్సిందిగా కమీషనర్ జస్వంత రావు విజ్ఞప్తి చేశారు. ఈ ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా నగరంలో పారిశుద్ధ్యం మెరుగవుతుందని క కమీషనర్ తెలిపారు. తదుపరి కమీషనర్ గారు, బక్రీద్ పండుగ సందర్భంగా డ్రైవర్స్ కాలనీలో ఉన్న ఈద్గా మసీదును సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పండుగ సందర్భంగా ప్రార్థనలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున మసీదు పరిసర ప్రాంతాలు, రహదారులు మరియు ప్రజలు సంచరించే ప్రదేశాలను పూర్తిగా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు.



అదేవిధంగా చెత్త తొలగింపు, కాలువల శుభ్రపరిచే పనులు, తాగునీటి సౌకర్యం మరియు పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సునీత, 5వ సర్కిల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శివయ్య, వ సర్కిల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ గనే నాయక్ మరియు సంబంధిత శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు హాజరు కావడం జరిగింది.




# నిషేధిత సింగల్ యూజ్ ప్లాస్టిక్ పై ముమ్మరంగా తనిఖీలు





అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, మే 26 :ఈరోజు అనంతపురం నగరంలోని రెండవ సర్కిల్ పరిధిలో 50, 51వ సచివాలయం ఏరియాలలో మారుతీ నగర్, శ్రీనగర్ కాలనీ, 80 ఫీట్ రోడ్డు రాంనగర్ ఏరియాలలో ప్లాస్టిక్ షాపులపై ముమ్మరంగా తనిఖీలు చేయడం జరిగింది. అదేవిధంగా 4వ సర్కిల్ పరిధిలో వేణుగోపాల్ నగర్, గుత్తి రోడ్డు, నీరు గంటి వీధి , రామచంద్ర నగర్, ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలలో నిషేధిత సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మే వ్యాపార సముదాయాలలో, తోపుడు బండ్లు, కిరాణా షాపులో మరియు హోటల్స్ లలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ (×/ఎ) సునీత ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది., అదేవిధంగా ఈ సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మే వ్యాపారస్తులపైన ప్లాస్టిక్ రైడ్ చేసి ప్లాస్టిక్ పై జరిమానా 2000/- రూపాయలు విధించడం జరిగింది. ప్రజలందరూ నిషేధిత సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సునీత, 2వ, 4వ సర్కిల్ లకు సంబంధించిన శానిటరీ ఇన్స్పెక్టర్లు, నాగరాజు,విజయ్ కుమార్ సంబంధిత శానిటేషన్ సెక్రటరీలు మణిదీపు, ప్రభావతి, వెంకటయ్య, సాయినాథ్, హరి, కుసుమ, వసుంధర, వైష్ణవి మరియు మేస్త్రీలు హాజరు కావడం జరిగినది.

# రెవెన్యూ అంశాలపై సిసిఎల్ఏ ఉన్నత స్థాయి సమీక్ష



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 26:

రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సిసిఎల్ఏ) జయలక్ష్మి, జాయింట్ సెక్రటరీ టి.ఎస్. చేతన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ లతో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సెక్షన్ 22ఏ - ఫైళు నిషేధిత భూముల జాబితాలోని అసైన్డ్ భూములకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే - రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్, విలేజ్ సర్వేయర్ లాగిన్ లో డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి, తహశీల్దార్, జాయింట్ కలెక్టర్ లాగిన్స్ లో త్వరితగతిన అప్రూవల్స్ పూర్తి చేయాలన్నారు. మార్చి 2027 లోపు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జూన్ నెలలో 12 గ్రామాల్లో డ్రాఫ్ట్ పాస్ పుస్తకాలను ఈ-కేవైసీ ద్వారా పంపిణీ చేసి, ఏవైనా తప్పులుంటే గ్రామసభల ద్వారా అక్కడికక్కడే సవరించి, జూలై నెలలో అసలు పాస్ పుస్తకాలను అందజేస్తామని చెప్పారు. రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్- గ్రామ రికార్డుల డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు ప్రభుత్వం మరో రెండు వారాల గడువు పెంచిందని, ఈ లోపు ప్రక్రియను ముగించాలని ఆదేశించారు. ఐవిఆర్ఎస్ (×ఎ=ా) ఫీడ్‌బ్యాక్ - రీసర్వే, ఎఫ్-లైన్ భూమి కొలతలు పిటిషన్లపై ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి ఐదు ప్రశ్నలతో ఐవిఆర్ఎస్ ద్వారా తీసుకుంటున్న ఫీడ్‌బ్యాక్‌లో సత్యసాయి జిల్లా ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కొండయ్య,ఎడి సర్వే విజయ శాంతి,ఆర్‌డిఒలు,జిల్లా రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# కడప క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 26:

కడప క్రీడా పాఠశాలలో ప్రవేశాల కొరకు శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన అర్హులైన బాలురు, బాలికల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బి. కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న, క్రీడల పట్ల ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. అర్హులైన విద్యార్థులు జూన్ 02.06.2026 లోపు https://apsportsschool.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, ఆహారంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు.

# పసుపు పండగను విజయవంతం చేద్దాం

- మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- నేటి నుంచి రెండు రోజులు పుట్టపర్తి నియోజవర్గం లో మహానాడు
- మహానాడు సభ కు హాజరుకానున్న పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,







పుట్టపర్తి, కదిలించే వార్త, మే 26 :

పుట్టపర్తి నియోజకవర్గం లో ఈనెల 27, 28 న వర్చువల్ గా నిర్వహించే పసుపు పండగ మహానాడు ను విజయవంతం చేద్దామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజవర్గంలోని ఆయా క్లస్టర్ లో బుధవారం ,గురువారం జరిగే మహానాడు సభకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అతిథిగా హాజరుకానున్నారు. నియోజవర్గంలో మంగళవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొత్త చెరువులో మాణిక్యం బాబా కళ్యాణమండపం , షాధిఖనా, బుక్కపట్నం సాధిఖనా, ఎస్ ఎం ఎస్ ఫంక్షన్ హాల్ , పుట్టపర్తి రూరల్ లో టీడీపీ కార్యాలయం ,అర్బన్ లో సాయి ఆరామం లో ,నల్లమాడ షాది ఖానా లో,ఓడి చెరువు ఐటీఐ ఆవరణంలో ,కొండక మార్ల , ఆమడ గూరు మండలంలో ఆయా క్లస్టర్ పరిధిలో మహానాడు వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ,ప్రతి చోట ఎల్ ఈ డి స్క్రీన్ ,మైక్ సెట్లను ,వేదిక పైన ఎన్టీఆర్ విగ్రహం ,టీడీపీ జెండా దిమ్మె, హాజరైన టీడీపీ కార్యకర్తలకు మంచి భోజనం ,తేనీరు, స్నాక్స్ ,త్రాగునీరు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి టీడీపీ కన్వీనర్లకు సూచించారు. అదే విధంగా పుట్టపర్తి ఆర్టీసీ డిపో వద్ద నిర్మాణం చేపట్టిన చిల్డన్ పార్కును మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. కొత్త చెరువు మండలం నారేపల్లిలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. మైలసముద్రంలో గంగమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు, పుట్టపర్తి ,బుక్కపట్నం , నల్లమాడ , ఓడి చెరువు, ఆమడ గూరు మండలాల టీడీపీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక



# దళిత క్రైస్తవులకు సుప్రీంకోర్టు ఎస్సీ హోదా కల్పించాలి

**- మే 30న విజయవాడలో రాష్ట్ర సదస్సు**

**- దళిత క్రైస్తవులు విజయవంతం చేయండి**

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పిలుపు**





**అనంతపురం, కదిలించే వార్త, మే 26** :అనంతపురం ... దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదని సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించడంతో దళిత క్రైస్తవులు తీవ్రంగా నష్టపోతారని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలన్న సంకల్పంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఈనెల 30న విజయవాడ గాంధీనగర్ లోని ఐలాపురం కన్వెన్షన్ హాల్లో దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా హక్కుల సాధనకై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అనంతపురం నగరంలో ఎన్ జిహోం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు యస్సి,యస్టి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి,రసేపలి రామంజి ఎంపీ నాగరాజు ఎర్ర ఓబులేసు నక్క ఆంజనేయులు రామంజి,యం.సి. చిరంజీవి సుమన్ ఆదిశేషు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి కృషి చేయాలని డిమాండ్ చేశారు . దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అరికట్టాలని.. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా హక్కుల సాధనపై చర్చించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఉన్న దళిత క్రైస్తవులు సంఘాల పెద్దలు దళిత ఉద్యమ నేతలు రాజకీయ పార్టీ నాయకులు ప్రజాసంఘాల మేధావులు మహిళలు విద్యావంతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు పిలుపునిచ్చారు . అనంతరం రాష్ట్ర సదస్సు పోస్టర్లను విడుదల చేశారు.

# కార్మికుల కష్టాన్ని అర్థం చేసుకుని ప్రతి ఒక్కరు స్వచ్ఛత కోసం సహకరించాలి.. ఎమ్మెల్యే అమిలినేని

**- ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏమిలినెని**

**- స్వయంగా తానే చీపురు పట్టి రోడ్డును శుభ్రం చేసిన ఎమ్మెల్యే**

**- ప్రతి వ్యక్తి స్వచ్ఛత, శుభ్రతలో భాగస్వాములు కావాలి**







**కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, మే 26 :**

మన కళ్యాణదుర్గం మున్సిపాలిటీ శుభ్రంగా ఉండాలంటే కార్మికుల కష్టాన్ని అర్థం చేసుకుని ప్రతి ఒక్కరు స్వచ్ఛత కోసం సహకరించాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పురపాలక శాఖ వారు చెప్పిన విధంగా చెత్తను వేరు చేసి కార్మికులకు సహకరించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు పురపాలక శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వాల్మీకి కూడలిలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ప్రారంభానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని తానే స్వయంగా చీపురు పట్టి కార్మికులతో కలసి రోడ్డును శుభ్రం చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతి పట్టణం సుందరంగా ఉంచాలంటే పట్టణంలో నివసించే ప్రతి వ్యక్తి శుభ్రతను బాధ్యతగా తీసుకుని మున్సిపల్ కార్మికులకు సహకరించాలని అన్నారు..ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డంప్ యార్డు క్లీనింగ్ పనులు పూర్తయినా అందులో మిగిలిన ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలను తొలగించకుండా ఆగిపోయాయని ఇందుకు కారణం అందులో ఉన్న వ్యర్థాలను విడదీయకపోవడమే కారణమని అది పూర్తయితే ఆ స్థలం ప్రజలకు ఉపయోగంలోకి వచ్చేదన్నారు.ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నీటి నుంచి జూన్ 20 తేదీ వరకు కొనసాగుతుందని మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి శుభ్రత గురించి, చెత్తను వేరుచేయడం గురించి ఏ డబ్బాలోకి ఏ చెత్త వేయాలని అవగాహన కల్పిస్తారని ప్రజలు కూడా వారికి సహకరించాలని తెలిపారు.




# కార్యకర్తే నా అధినేత ఇదే... మా నారా లోకేష్ సిద్ధాంతం

**- దేశానికే ఆదర్శంగా నిలిచేలా మహానాడు కార్యక్రమాన్ని ఉంటుంది**

**- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, నియోజకవర్గ పరిశీలకుడు దేవేంద్ర**

**- ప్రతి క్లస్టర్ నుంచి వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని పిలుపు**

**- వైయస్ రాజశేఖర్ రెడ్డిని చంపింది జగనేనన్న అనుమానాలు ఉన్నాయి**

**- కడప అంటే ఫ్యాక్షన్, బాంబుల రాజ్యంగా మార్చింది.. వైయస్ కుటుంబమేనంటూ విమర్శలు**







**అనంతపురం, కదిలించే వార్త, మే 26 :** పొదుపు చర్యల్లో భాగంగా యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచేలా మహానాడు కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దేవేంద్రప్ప అన్నారు. ఈనెల 27, 28 తేదీల్లో మహానాడు కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో అబ్జర్వర్ దేవేంద్ర అర్బన్ టిడిపి కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు అర్బన్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూలహారాలు వేసి శాలువాలతో సత్కారం చేశారు. అనంతరం మహానాడు ఏర్పాట్ల గురించి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత క్షేత్రస్థాయిలో పలు క్లస్టర్లను ఎమ్మెల్యే దగ్గుపాటితో కలిసి అబ్జర్వర్ దేవేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇంధన ధరలు, గ్యాస్ కొరత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని పొదుపు చర్యల్లో భాగంగా ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన పిలుపు మేరకు మొదటిసారిగా వర్చువల్ విధానంలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో మహానాడు అంటే ఒక ప్రాంతానికి ప్రతి నియోజకవర్గం నుంచి కొంతమంది వెళ్లేవారని.. అయితే ఇప్పుడు ప్రతి క్లస్టర్ నుంచి వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనబోతున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీలోని ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమాన్ని ఒక పండుగలా భావిస్తారన్నారు. అందుకే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కార్యకర్తే మా అధినేత అన్న సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్నారన్నారు. కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండాలన్న ఉద్దేశంతో కేవలం 100 రూపాయలతో ఐదు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాలు ఏర్పాటు చేశారన్నారు. కార్యకర్తల కుటుంబాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్యా, వైద్య పరంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సాయం చేస్తున్నట్లు చెప్పారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విధంగా కోటి మంది సభ్యత్వం చేసిన ఘనత నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. మహానాడు కార్యక్రమంలో కార్యకర్త స్థాయి నుంచి క్లస్టర్ ఇన్ ఛార్జి వరకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో 12 క్లస్టర్ల పరిధిలో మహానాడు కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎమ్మెల్యే అన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అనంతపురం జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పుట్టపర్తి వంటి ప్రాంతంలో ఐదవ జనరేషన్ కు సంబంధించిన యుద్ధ విమానాలు తయారవుతాయని ఎవరూ ఊహించలేదన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. 3500 కోట్లతో హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి తమిళనాడు సరిహద్దులోని కుప్పం వరకు నీరు తీసుకెళ్లారన్నారు. కర్ణాటక సరిహద్దులోని మడకశిర వరకు నీరు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. 30 వేల కోట్లతో రాయలసీమను ఆర్టికల్చర్ హబ్ గా మార్చబోతున్నారన్నారు. ఇంకా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రానున్న రోజుల్లో చేయబోతున్నట్లు తెలిపారు. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా తెలుగుదేశం పార్టీ పరంగా చేపట్టబోయే అన్ని అంశాల గురించి మహానాడులో చర్చించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరోవైపు అబ్జర్వర్ దేవేంద్రప్ప మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కూడా వర్చువల్ విధానంలో ఇంత పెద్ద స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించలేదని అన్నారు. చంద్రబాబు అంటే విజన్ అని విజన్ అంటే చంద్రబాబు అని అన్నారు. పొదుపు చర్యల్లో భాగంగా ఇలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వర్చువల్ విధానంలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 12 క్లస్టర్లలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో ఏర్పాట్లు బాగా జరిగాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తున్నారని.. అలాగే పార్టీ తరఫున ప్రజలకు మేము అండగా నిలవాల్సిన అంశాల గురించి మహానాడు వేదికగా చర్చిస్తామన్నారు. కార్యకర్తల సమస్యలను పరిష్కరించుకుంటూ.. భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేస్తామన్నారు. మరోవైపు జగన్ తానేదో నీతిమంతుడి లాగా.. ఫ్యాక్షన్ అంటే తెలియని వ్యక్తి లాగా మాట్లాడుతున్నారని అన్నారు. అసలు కడప జిల్లాకు ఫ్యాక్షన్ ముద్ర పడటానికి బాంబుల సంస్కృతి అక్కడ ఉంది అని చెప్పడానికి ప్రధాన కారణం వైఎస్ కుటుంబమేనన్నారు. ఆరోజు రాజారెడ్డి చేసిన అరాచకాల గురించి కడప ప్రాంత ప్రజలకు బాగా తెలుసునన్నారు. వైఎస్ఆర్ మరణం కూడా అనుమానం ఉందని చెబుతున్న జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యల పట్ల ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. అసలు వైయస్సార్ మరణం వెనుక జగన్ ఉన్నారన్న అనుమానాలు చాలామందికి ఉన్నాయన్నారు. తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని తాను ముఖ్యమంత్రి కావాలని సంతకాలు సేకరణ చేశారన్నారు. అలాగే తన చిన్నాన్నను కూడా ఆయన చంపించారన్న వాస్తవం అందరికీ తెలిసిందేనన్నారు. పైకి మాత్రం తన తాతని చిన్నాన్నని చంపిన వాళ్లను ఏమి చేయడం లేదంటూ జగన్ చెబుతున్న మాటలు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇప్పటికే జగన్ని 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారని.. రానున్న రోజుల్లో అవి కూడా మిగలవన్నారు. జగన్ రాజకీయ భవిష్యత్తు ఎప్పుడో ముగిసిందని దేవేంద్రప్ప అన్నారు.




# అర్బన్ టీడీపీ కార్యాలయంలో జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి కి ఘన స్వాగతం







అనంతపురం, కదిలించే వార్త, మే 26 :

అనంతపురం జిల్లా పార్టీ జోనల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి కి అర్బన్ టిడిపి కార్యాలయం లో ఘన స్వాగతం లభించింది. కోఆర్డినేటర్ హోదాలో తొలిసారి అనంతపురం నగరానికి వచ్చిన నేపథ్యంలో అర్బన్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు జరగనున్న సందర్భంగా క్లస్టర్లు, టిడిపి నాయకులకు శ్రీనివాస్ రెడ్డి పలు సూచనలు చేశారు. పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి కి కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వాగతం పలికారు. అనంతరం మహానాడుకుసంబంధించిన అంశాల గురించి చర్చించారు.

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రత్యేక కృషి

**- : ఉరవకొండ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న 32 రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకోసం రూ.6.33 కోట్ల రూపాయల నిధులు మంజూరు**

**- : ప్రత్యేక జీవో (జీవో ఆర్టీ నంబర్. 452) విడుదల**



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 26 :- రాష్ట్ర ఆర్థిక ఌ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా కొద్దిరోజుల కిందట గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవన నిర్మాణాలకు నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరగగా, తాజాగా ఈరోజు మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రత్యేక కృషి చేయడంతో ఉరవకొండ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకోసం రూ. 6.33 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ మంగళవారం ప్రత్యేక జీవో విడుదల కావడం జరిగింది. వ్యవసాయ మరియు సహకార శాఖ బడ్జెట్ అంచనాలు మేరకు 2026-27 లో రైతు సేవ కేంద్రాలకి రూ. 6.33 కోట్ల (ఆరు కోట్ల ముప్పై మూడు లక్షల రూపాయలు) నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు ప్రత్యేక జీవో విడుదల చేస్తూ ప్రభుత్వ ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ ఉత్తర్వులను జారీ చేశారు.- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గత ప్రభుత్వంలో అసంపూర్తిగా ఉన్న 32 రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణం కోసం నిధులను విడుదల చేయాలని కోరడం జరగగా, జీవో ఆర్టీ నంబర్ 452 ను ఉరవకొండ నియోజకవర్గంలోని 32 రైతు సేవ కేంద్రాల భవనాల పనులను పూర్తి చేయడానికి రూ. 6.33 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఈరోజు (26.05.2026) జీవోను విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి సారించడం వల్ల ఉరవకొండ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయ, రైతు సేవ కేంద్రాల భవనాల నిర్మాణం వేగవంతంగా కొనసాగనుంది.

## బక్రీద్ పర్వదినం వేళ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టండి... అవాంఛనీయ ఘటనలకు తావుండకూడదు

**-- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS**

**- జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు చేపట్టండి**

**- శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోండి**

**- జిల్లాలోని ముస్లిం సోదర సోదరీ మణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ**

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 26 :

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS గారు ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావుండకూడదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బీట్లు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. అంతేకాకుండా... అన్ని మతాల వారితో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరి మనోభావాలు మరొకరు గౌరవించేలా మరియు పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలకు తావివ్వొద్దని సూచిస్తూ ప్రజలకు తమ స్థాయిలో అవగాహన కల్పించేలా పీస్ కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేయాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తో సహా ఏదైనా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఏవైనా అభ్యంతరకరమైన పోస్ట్ షేర్ చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సామాజిక మాధ్యమాల గ్రూపులలో వచ్చే సందేశాలు, దృశ్యాలపై ప్రత్యేక నిఘా ఉంచామని... సైబర్ విభాగం పోలీసులు 24ఐ7 ఆయా గ్రూపులను పర్యవేక్షిస్తూ ఉంటారన్నారు. పండుగ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సులభతరం చేయాలన్నారు. జంతు వధశాలల వద్ద నీటి సమస్య ఌ పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలన్నారు.

## జిల్లాలోని ముస్లిం సోదర సోదరీ మణులకు బక్రీద్ శుభాకాంక్షలు

త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS గారు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710